సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

మంగళవారం 17 నవంబర్ 2026

లేపాక్షి కి పెజావర్ స్వామీజీ..!!

.....పెజావర్ స్వామీజీ లేపాక్షి పర్యటనకు ఆర్డీఓకు ఆహ్వానం.

లేపాక్షి నవంబర్ 16 సీమ వార్త:



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చారిత్రక లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి ఆలయానికి ఈ నెల 18న పెజావర్ స్వామీజీ విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఆర్డీఓ ఆనంద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వామీజీ పర్యటనకు ఆహ్వానించారు. స్వామీజీ రాక సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను ఆర్డీఓకు వివరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామీజీకి స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. చారిత్రక లేపాక్షి ఆలయానికి ప్రముఖ ఆధ్యాత్మిక స్వామీజీ రానుండటంతో భక్తుల్లో ఆసక్తి నెలకొంది.

ఢీకొన్నా రైళ్లు... చెల్లాచెదురైన బోగీలు..!!



....తాడిపత్రిలో నిజమైన ప్రమాదంలా మాక్ డ్రిల్

....ఉత్కంఠ రేపిన రైల్వే మాక్ డ్రిల్.

....500 మంది సిబ్బందితో రైల్వే విన్యాస ప్రదర్శన

తాడిపత్రి నవంబర్ 16 సీమ వార్త:

రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి.. బోగీలు పట్టాలు తప్పి కిందపడిపోయాయి.. బోగీల్లో ప్రయాణికులు హాహాకారాలు చేస్తున్నారు.. కొందరు తీవ్రంగా గాయపడి బయటకు రాలేని పరిస్థితి.. మరికొందరు మంటల్లో చిక్కుకుని ప్రాణభయంతో ఆర్తనాదాలు చేస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారులు ఎలా స్పందించాలి? బాధితులను ఎలా రక్షించాలి? క్షతగాత్రులను ఎంత వేగంగా ఆసుపత్రులకు తరలించాలి? అనే అంశాలను కళ్లకు కట్టినట్లు - మిగతా3లో







భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా నిరంతర ప్రక్రియ..!!

.....నీటి పారుదల శాఖ మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పనిచేయాలి.

....ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఇరిగేషన్, డిడబ్ల్యుఎంఏ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

....అన్ని చెరువులు, కుంటలు, కాలువలకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలి

....ఉపాధి హామీ కూలీలకు విరివిగా పనులు కల్పిస్తూ జల సంరక్షణ పనులు వేగవంతం చేయాలి

....జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, నవంబర్ 16 సీమ వార్త.

జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా, భూగర్భ జలమట్టాలను నిరంతరం పెంచడమే లక్ష్యంగా నీటి పారుదల శాఖ మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారు ఈ కార్యక్రమాన్ని ఒక నిరంతర ప్రక్రియగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఇరిగేషన్ మరియు డ్వామా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ శాఖ అధికారులు, డ్వామా అధికారులతో పాటు ఏపీ డి , ఏపీఓ , మరియు ఏ ఈ లతో జిల్లా కలెక్టర్ చేసే పనులు అమలు మరియు ప్రగతిపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల ప్రణాళిక అనేది క్షేత్ర స్థాయిలో రెండు రోజులలో పూర్తి కావాలి అలాగే ఈ ప్రక్రియ మొత్తము జిల్లా కలెక్టర్ అనుమతులతో సహా 48 గంటలలో పనుల యటుక్క ఆమోదం పొందాలని స్పష్టం చేసారు. - మిగతా3లో

లీడర్‌ను చేసేది ఓటరే..!!

.... గుంపు ఎక్కడున్న గుసగుసలే..!!

...పంచాయతీ ఎన్నికలవేళ చిలమత్తూరులో రాజకీయ వేడి.

.....ప్రజలు ఎటువైపు... నేతల భవిష్యత్తు ఓటర్ పైనే.



చిలమత్తూరు నవంబర్ 14 సీమ వార్త.

కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజల మద్దతు ఉందా? ప్రతిపక్షాల వ్యూహం పలిస్తుందా? గ్రామ గ్రామాన ఆసక్తికర చర్చ ప్రతి గ్రామంలోనూ నలుగురు కూర్చున్న చోట ఎవరి నోట విన్న సర్పంచ్ ఎన్నికల గురించి ప్రస్తావించుకుంటున్నారు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చిలమత్తూరు మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది గ్రామంలో ఎన్నికల సందడి మొదలవడంతో ప్రధాన పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు అధికార కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో ఉన్న ఆదరణ ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీలకు ఉన్న ప్రజాబలం ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతాయన్న అంశంపై గ్రామీణ ప్రాంతాల్లో చర్చ సాగుతుంది కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు తమకు అనుకూలంగా మారుతాయని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలు ప్రజా సమస్యలు స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు తమకు ప్రధాన ప్రచారాస్త్రాలుగా - మిగతా3లో

రాష్ట్రస్థాయి జూడో పోటీలలో సత్తా చాటిన ధర్మవరం విద్యార్థులు





జాతీయ స్థాయికి ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం రూరల్ నవంబర్ 16 సీమ వార్త : ధర్మవరం జీ.వి.ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు జూడో రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటారు.ఈనెల 13 14 15 తేదీలలో నిర్వహించినటువంటి జూడో రాష్ట్రస్థాయి పోటీలు విజయవాడ గన్నవరం లో మల్లికార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నిర్వహించినటువంటి జూడో రాష్ట్రస్థాయి పోటీలు ఈ పోటీలలో ధర్మవరం జీవి ఈ జెడ్పి జిహెచ్ఎస్ బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు డిసెంబర్ 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు లక్నోలో జరగబోయే జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక అవడం జరిగింది. ఈ.పోటీలలో 9వ తరగతి చదువుతున్నటువంటి వి.సింధు మైనస్ 36 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ అలానే 9వ తరగతి చదువుతున్నటువంటి మైనస్ 48 కేజీ విభాగంలో ఎస్. డమరేశ్వరి గోల్డ్ మెడల్ అలానే 9వ తరగతి చదువుతున్నటువంటి బి. ప్రణవి సిల్వర్ మెడల్ అలానే ఏపీ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఎన్ చైత్ర మైనస్ 57 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలానే ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎన్. సిద్ధార్థ బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది.మెడల్స్ సాధించిన క్రీడాకారులను అభినందనలు తెలియజేస్తున్న జీవి జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు వై.సుమనా అలానే ఉపాధ్యాయ బృందం పి.డి స్వరూప,జూడో కోచ్. ఎస్. ఇనాయత్ భాషా చేతుల మీదగా క్రీడల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందనలు తెలియజేశారు. అలానే చదువుతోపాటు క్రీడల్లో ఉండడం వలన పిల్లలకు స్పోర్ట్స్ కోటా కింద 3% రిజర్వేషన్ కలుగుతుంది అలానే స్పోర్ట్స్ కోటా కింద జాబ్స్ పొందటానికి కూడా సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని పిల్లలకు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం క్రీడల్లో ఉండడం వలన పిల్లలు ధైర్యం ఆత్మరక్షణ తో పాటు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలకు విన్నవిస్తూ ప్రతి ఒక్కరూ జూడో కరాటే మిగతా క్రీడారంగంలో కూడా ఉండడం వలన ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల్లో నేర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు జూడో కోచ్ ఇనాయత్ భాషా తో పాటు కోచ్ కె. అర్చన తెలియజేశారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలలో సత్తా చాటిన ధర్మవరం విద్యార్థులు

జాతీయ స్థాయికి ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం రూరల్ నవంబర్ 16 సీమ వార్త :ధర్మవరం జీ.వి.ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు జూడో రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటారు.ఈనెల 13 14 15 తేదీలలో నిర్వహించినటువంటి జూడో రాష్ట్రస్థాయి పోటీలు విజయవాడ గన్నవరం లో మల్లికార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నిర్వహించినటువంటి జూడో రాష్ట్రస్థాయి పోటీలు ఈ పోటీలలో ధర్మవరం జీవి ఈ జెడ్పి జిహెచ్ఎస్ బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు డిసెంబర్ 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు లక్నోలో జరగబోయే జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక అవడం జరిగింది. ఈ.పోటీలలో 9వ తరగతి చదువుతున్నటువంటి వి.సింధు మైనస్ 36 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ అలానే 9వ తరగతి చదువుతున్నటువంటి మైనస్ 48 కేజీ విభాగంలో ఎస్. డమరేశ్వరి గోల్డ్ మెడల్ అలానే 9వ తరగతి చదువుతున్నటువంటి బి. ప్రణవి సిల్వర్ మెడల్ అలానే ఏపీ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఎన్ చైత్ర మైనస్ 57 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలానే ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎన్. సిద్ధార్థ బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది.మెడల్స్ సాధించిన క్రీడాకారులను అభినందనలు తెలియజేస్తున్న జీవి జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు వై.సుమనా అలానే ఉపాధ్యాయ బృందం పి.డి స్వరూప,జూడో కోచ్. ఎస్. ఇనాయత్ భాషా చేతుల మీదగా క్రీడల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.అలానే చదువుతోపాటు క్రీడల్లో ఉండడం వలన పిల్లలకు స్పోర్ట్స్ కోటా కింద 3% రిజర్వేషన్ కలుగుతుంది అలానే స్పోర్ట్స్ కోటా కింద జాబ్స్ పొందటానికి కూడా సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని పిల్లలకు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం క్రీడల్లో ఉండడం వలన పిల్లలు ధైర్యం ఆత్మరక్షణ తో పాటు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలకు విన్నవిస్తూ ప్రతి ఒక్కరూ జూడో కరాటే మిగతా క్రీడారంగంలో కూడా ఉండడం వలన ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల్లో నేర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు జూడో కోచ్ ఇనాయత్ భాషా తో పాటు కోచ్ కె. అర్చన తెలియజేశారు.

సత్యసాయిబాబా 101 జయంతి ఉత్సవాలు.





పెనుకొండ నవంబర్ 16 సీమ వార్త. పట్టణంలోని ఆల్విన్ కాలనీలో వెలసిన శ్రీ సత్య సాయి బాబా 101 వ జయంతి ఉత్సవాలు శంకరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వశాంతి కొరకు తలపెట్టిన అఖండ సాయి నామ కీర్తనలతో పుష్ప మాలికలతో, పూలదండ,దీపకాంతులతో భక్తిశ్రద్ధలతో,స్వామివారిని అలంకరించి అఖండ సాయి భజనలు చేశారు.సాయంత్రం స్వామివారికి కర్పూర నీరాజనం చేశారు.వచ్చిన స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు సత్యసాయి సేవా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలలో మా మద్దతు మీకే.. గాంధీనగర్ వాసులు

సోమందేపల్లి నవంబర్ 16 సీమ వార్త ఎంపీటీసీ ఎన్నికలలో కూటమి అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం చేసిన టీడీపీ నాయకులు సీసీ హరిని గాంధీనగర్ వాసులు ఘన సన్మానం చేశారు.



సోమవారం సీసీ హరి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా సీసీ హరిని సన్మానం చేసి సర్పంచ్ ఎన్నికల్లోనూ మీ వెంటే ఉంటామని కూటమి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, దాసరి చిరు, జింకా చంద్రశేఖర్, పప్పూరి గోపీనాథ్ జింకా నాగరాజు, జక్కా ప్రవీణ్ కుమార్, గుర్రం మంజునాథ్, తిప్పేస్వామి, పూజారి తిప్పయ్య, దాసరి ప్రకాష్, శీలా నారాయణస్వామి,సీఎన్ సురేష్, శీలా హేమంత్,యరజోడు లక్ష్మీనరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బాబయ్య స్వామి ఉరుసుకు అన్ని ఏర్పాట్లు చేస్తాం.

:-మున్సిపల్ చైర్మన్ త్రివేంద్రమూర్తి.

పెనుకొండ నవంబర్ 16 సీమవార్త. ప్రఖ్యాతి గాంచిన శ్రీబాబయ్య స్వామి దర్గా లో సోమవారం మున్సిపల్ చైర్మన్ త్రివేంద్రమూర్తి ప్రత్యేక ప్రార్థన లు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మత సామరస్యానికి ప్రతికగా జరిగే ఉరుసు ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో ఉరుసుకొచ్చే భక్తులకు త్రాగునీరు అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధారపనేని రామలింగ, హేమా కృష్ణమూర్తి, షిరింతాజ్ దాదు,బాబుల్ రెడ్డి, షౌకత్, బర్కత్, హుజురుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ...

అడిషనల్ ఎస్పీ అంకిత సురానా...

ధర్మవరం రూరల్ నవంబర్ 16 సీమ వార్త : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాల్లో రెండవ రోజు కొనసాగుతున్న నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసు భద్రతా ఏర్పాట్లను సోమవారం అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురానా ఐపీఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, నామినేషన్ల ప్రక్రియకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరిగే అన్ని ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలను డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంట, డీఎస్పీ రవిబాబు, సీఐలు ప్రభాకర్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.



గ్రంథాలయద ఉద్యమకారుల సంస్మరణ సభ



చిలమత్తు రు నవంబర్ 16 సీమ వార్త చిలమత్తూరు శాఖా గ్రంథాలయం నందు ఈ రోజు 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ ఏర్పాటు చేయడమైనది. గ్రంథాలయ ఉద్యమకారులైనటువంటి డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, గాడి చర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య మొదలగువారు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవను గుర్తు చేసుకుని వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని ఈ విజ్ఞాన నిలయాలను ఉపయోగించుకుని విద్యార్థినీ విద్యార్థులు అభివృద్ధి చెందాలని ప్రసంగించారు. అజ్ఞానాన్ని తొలగించే ఒక జ్ఞానజ్యోతి గ్రంథాలయం అని కొనియాడారు. ఈ కార్యక్రమములో గ్రంథాలయ పాఠకులు. రామాంజనేయులు. కరెంటు చలపతి, డి వెంకటగిరి, లక్ష్మీనారాయణ, శివ, భాష .గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున, గ్రంథాలయ పాఠకులు, పూర ప్రజలు పాల్గొన్నారు .

కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





ధర్మవరం రూరల్ నవంబర్ 16 సీమ వార్త : ధర్మవరం పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎన్ సుందరేశ్వర్ రావు అధ్యక్షతన యాభై తొమ్మిదవ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాలను మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. గ్రంథాలయాలు,విద్యార్థుల విద్యాభివృద్ధికి, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కళాశాల గ్రంథాలయ అధికారి కె.మహేంద్ర రావు మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలకు నిలయాలు మాత్రమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడే విజ్ఞాన కేంద్రాలని వివరించారు. ఈ పుస్తకాలు ఈ జర్నల్స్ డిజిటల్ వనరులు మరియు ఆన్లైన్ సమాచార సేవల ద్వారా విద్యార్థులకు విస్తృతమైన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులైన ఆదినారాయణ, డాక్టర్ శివశంకర్ , డాక్టర్ పర్వీన్ మరియు పావని పాల్గొని జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రొల్ల సర్పంచ్ అభ్యర్థిగా తెలుగు యువత నాయకుడు

జిఎస్ యోగానంద్ ఏకగ్రీవ ఎంపిక

మడకశిర నవంబర్ 16 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండల కేంద్రంలోని పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగు యువత నాయకుడు జిఎస్ యోగానందను సోమవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మాజీ జెడ్పిటిసి సన్న తిమ్మప్ప తనయుడు, మాజీ సర్పంచ్ కరియమ్మ తనయుడు ప్రస్తుత తెలుగు యువత నాయకుడు జిఎస్ యోగానందను ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగింది. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ఆనందం తిరిగి సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేయడంతో పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు. ఈసారి భారీ మెజార్టీతో జిఎస్ యోగానందను గెలిపిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జాన్ లోని బలంగానే ఈసారి జిఎస్ యువగానంద్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పంచాయతీ ప్రజలు తెలియజేస్తున్నారు.



మెళవాయి పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిపై కూటమి నేతల కీలక భేటీ

మడకశిర నవంబర్ 16 సీమ వార్త శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర మండలం మెళవాయి పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయమై సోమవారం కుంచేటి వక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు నారాయణ గౌడు, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి , తెలుగు యువత నాయకుడు రాజశేఖర్ తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థి ఎంపిక, పంచాయితీలో కూటమి బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహంపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పదవికి పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల పేర్లను తీసుకుని పార్టీ అధిష్ఠానానికి పంపించడం జరిగింది. అధిష్ఠానం నిర్ణయం మేరకు అభ్యర్థిని ఖరారు చేసి, కూటమి ఐక్యతతో మెళవాయి పంచాయితీలో గెలుపు సాధించాలని నాయకులు నిర్ణయించారు.



హెడ్ కానిస్టేబుల్ ఓబులపతి కుమారుని వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్ నవంబర్ 16 సీమా వార్త అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం గుంతకల్ రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓబులపతి గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి కుమారుడు వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గారు మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

వైసీపీ సర్పంచ్ అభ్యర్థి డీసీ అశోక్ ను సన్మానించిన ఎస్సీ కాలనీ వాసులు



సోమందేపల్లి నవంబర్ 16 సీమ వార్త స్థానిక సర్పంచ్ ఎన్నికల సమయంలో ఎవరి వ్యూహాలు చేస్తూ ముందుకెళ్తున్నారు.ఈ క్రమంలో సోమందేపల్లి మేజర్ పంచాయతీ వైసిపి అభ్యర్థి ముందస్తు ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్సీ కాలనీలో డీసీ అశోక్ వైసీపీ కోసం పాటుపడాలని ఆ కాలనీవాసులను అభ్యర్థించారు. మీ గెలుపు కోసం పాటు పడుతామని వైసీపీ కోసం పనిచేస్తామని కాలనీవాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహమూర్తి, గోవిందమ్మగారి శ్రీనివాసులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి కూటమి అభ్యర్థులు ఖరారు



సోమందేపల్లి నవంబర్ 16 సీమ వార్త బ్రాహ్మణపల్లి, ఈదుల బలాపురం గ్రామాలకు మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సర్పంచ్ కూటమి అభ్యర్థులను ఖరారు చేశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ సాదియా ఇర్ఫాన్ ఖాన్, నరసింహమూర్తి పేర్లను టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్ జడ్పిటిసి సిద్ధ లింగప్ప, ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్ ప్రకటించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం కల్పించారని నాయకులు కార్యకర్తల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ పదవి నాకు అధికారం కాదు...

ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం సీసీ హరి



సోమందేపల్లి నవంబర్ 16 సీమ వార్త మేజర్ పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి సవితమ్మకు మండల తెలుగుదేశం, బిజెపి,జనసేన (కూటమి) పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నుకుని నాపై నమ్మకం ఉంచి ఈ గొప్ప బాధ్యతను అప్పగించినందుకు సీసీ హరి కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి ఆదరాభిమానాలు, ఆశీస్సులు, సహకారం నా జీవితంలో ఎప్పటికీ మరువలేనివని మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజలందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నానని మీ అందరి సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.

టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా మకాసి వెంకటేశులు నామినేషన్



డి.హీరేహాల్, నవంబర్ 16 (సీమవార్త): డి.హీరేహాల్ మండల సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున మకాసి వెంకటేశులు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆర్యవైశ్య సంఘం చైర్మన్ నాగళ్లి రాజు, నూతన జడ్పీటీసీ బోయ వన్నూరస్వామి, మాజీ జడ్పీటీసీ శ్రీరాములు, పాల్తూరు మహాబల్లితో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ఆయన, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న స్టేజ్-1 అధికారి ధనుంజయ్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు పత్తి ఆంజనేయులు, కనికిరి వన్నూరస్వామి, మాజీ సర్పంచ్ కురుబ తిప్పేస్వామి, డిష్ దేవ, నాగయ్య, మకాసి బసవరాజు, వడ్డే మారెన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు మద్దతుగా నిలిచి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు.

గుంతకల్ రైల్వేస్టేషన్లో చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన సదస్సు



గుంతకల్ నవంబర్ 16 సీమా వార్త గుంతకల్, అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి ఆదేశాల మేరకుచైల్డ్ రైట్స్ వీక్ లొ భాగంగా గుంతకల్ రైల్వే స్టేషన్ లో చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన సదస్సు కల్పించడం జరిగింది.బాల్యవివాహాల గురించి అవగాహన కల్పించడం జరిగింది మిస్సింగ్ చైల్డ్, చైల్డ్ లేబర్, రన్ అవే చైల్డ్,చైల్డ్ అబ్యూస్ అనే అంశాలపై ప్రజలకి అవగాహన కల్పించడం జరిగింది.అలాగే జాతీయ దత్తత మాసోత్సవం 2026 గురించి వివరించడం జరిగింది.అవగాహన కల్పించిన వారిలో ముఖ్య చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్స్ ఎం.కె.పుష్పలత, కె.వి.సరోజ, వీరితో పాటు చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ చిన్న బాబు,మౌనిక,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ ఓబులపతి కుమారుని వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్ నవంబర్ 16 సీమా వార్త అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం గుంతకల్ రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓబులపతి గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి కుమారుడు వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గారు మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

బూడిదగడ్డపల్లిలో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు.

గోరంట్ల నవంబర్ 16: సీమ వార్త. ఫైలేరియా (బోదకాలు) వ్యాధి నిర్మూలనలో భాగంగా సోమవారం రాత్రి బూడిదగడ్డపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాత్రిపూట రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో 302 మందికి రక్తపు చుక్కల నమూనాలు సేకరించారు. ఫైలేరియా పరాన్నజీవి రాత్రి పూట మాత్రమే రక్తంలో కనిపిస్తుందని, అందుకే రాత్రి 7 గంటల నుండి ఈ పరీక్షలు చేశామని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర రావు మలేరియా విభాగం హెల్త్ సూపర్ వైజర్ గంగాధర్, ఆరోగ్య కార్యకర్తలు చెన్నారెడ్డి, చెన్నకేశవ రెడ్డి, రంగనాథ్, శ్రీకాంత్, ఏఎన్ఎం లు గీత, ప్రమీల, సరస్వతి, శాంతి, రాజ్యలక్ష్మి, మంజుల, త్రిపుర, రిహన, దీప, నూర్జహాన్ , భ్రమరాంబ, శ్యామల ఎం ఎల్ హెచ్ పి లు రమ్య, గాయత్రి,దివ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్తులు సహకరించి రక్త పరీక్షలకు ముందుకు రావాలని కోరారు. సేకరించిన నమూనాలను ల్యాబ్ కు పంపి పరీక్షించి, పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు.

రేపు నామినేషన్ తరలిరండి ప్రజలారా.



కొత్తపల్లి నవంబర్ 16 (సీమ్ వార్త) టిడిపి మద్దతు దారుడైన మాజీ సైనికుడు వడ్డే శ్రీనివాస్ పిలుపు. చెన్నై కొత్తపల్లి మేజర్ పంచాయతీ కావడంతో వడ్డే శ్రీనివాస్ కు తెలుగుదేశం ఎమ్మెల్యే పరిటాల సునీత మాజీ మంత్రి. ఆదేశాల మేరకు. రేపు చెన్నై కొత్తపల్లి ఎంఆర్సి భవనంలో. నామినేషన్ వేనున్నారు. పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నాయకులు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గత 20 సంవత్సరాల నుంచి. వైఎస్ఆర్సిపి సర్పంచ్ అభ్యర్థులు గెలిపిస్తూ ఉన్నారు. 24 సంవత్సరాల్లో దేశ సైనికుడిగా బిఎస్ఎఫ్ లో పని చేయడంలో. మంచి ప్రాధాన్యత తెచ్చుకున్నాడని ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. చెన్నై చెన్నై కొత్తపల్లిలో దేవాలయాలకు. తన సహాయం డబ్బు అందజేశారు. ఇదేవిధంగా స్మశాన వాటికకు తీసుకువెళ్లే చైతన్య రథం కూడా పార్టీలు కచ్చితంగా పంపించడం జరిగింది అన్నారు. చెన్నై కొత్తపల్లి లో నా నన్ను గెలిపించండి ఎంతో సేవ చేసేకి. దేవుడు అదృష్టం కల్పించాడని. ప్రజలను కోరుకున్నారు. రేపు జరగబోయే నామినేషన్ 11 గంటలకు అందరూ కలిసి రావాలని. వారు ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి చేశారు

పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా..



ధర్మవరం రూరల్ నవంబర్ 16 సీమ వార్త : శ్రీ సత్య సాయి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పుట్టపర్తి సబ్ డివిజన్ డీఎస్పీ మాణిక్యరావ్ పర్యవేక్షణలో ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడన్నపల్లి నామినేషన్ కేంద్రం వద్ద డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా నిర్వహించారు.నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ మాణిక్యరావు కోరారు.

కరికెర పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా బ్రాహ్మణులకు కేటాయించాలి



మడకశిర నవంబర్ 16 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండలం కరికెర పంచాయతీ సర్పంచ్ పదవిని బ్రాహ్మణులకు కేటాయించాలని పంచాయతీ పరిధిలోని నాయకులు కోరుతున్నారు. ఇప్పటివరకు ఇతర కులాలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో బ్రాహ్మణులు ముందుకు రావడానికి ఎలాంటి అవకాశం లేకుండా పోయిందని ఈసారి సర్పంచ్ పదవిని జనరల్ అభ్యర్థికి కేటాయించడంతో సీనియర్ నాయకుడు రవి స్వామిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతున్నారు. ఒకరిద్దరు పోటీలో ఉన్నా కూడా బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తే తాము తప్పుకోవడానికైనా సిద్ధంగా ఉన్నామని ఓ ప్రకటనలో తెలియజేస్తున్నట్లు తెలిసింది. అయితే ఈసారి సీనియర్ టిడిపి నాయకుడు బ్రాహ్మణ సంఘం నాయకుడు రవి స్వామికి సర్పంచ్ పదవిని కేటాయించాలని కోరుతున్నారు.

బొమ్మనహాళ్ సర్పంచ్ అభ్యర్థిగా పి. అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు



బొమ్మనహాళ్, నవంబర్ 16 (సీమ వార్త): బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని బొమ్మనహాళ్ గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పి. అనిల్ కుమార్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అభిమానులు, అనుచరులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ఆయన ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున, సీనియర్ నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు, పి. మోహన్ బాబు, కొత్తపల్లి శ్రీనివాసులు, కొత్తపల్లి కిష్టప్ప, కొత్తపల్లి మహేంద్ర జడ్పిటిసి,మాజీ జెడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, పి.నాగరాజు, కొత్తపల్లి బాబురావు, ఎంపీటీసీ గడిపూటి చెన్నకేశవులు, పి రమేష్, పి.గిరీష్, కురుబ లాల స్వామితో పాటు పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహం మధ్య నామినేషన్ కార్యక్రమం సందడిగా సాగింది.

కన్నడ భాష, సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత మనందరిది





హోమ నాగరాజ్.

పావగడ: నవంబర్ 16 సీమ వార్త. పావగడ: కన్నడ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి అభివృద్ధి చేసే బాధ్యత ప్రతి కన్నడిగుడిపైనా ఉందని జిల్లా రాజ్యోత్సవ పురస్కార గ్రహీత హోమ నాగరాజ్ అన్నారు. పట్టణంలోని అక్షయ బ్లూ జెమ్ మాంటెస్సరీ పాఠశాలలో హెల్ప్ సొసైటీ, శమీవృక్ష అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా జిల్లా, తాలూకా రాజ్యోత్సవ పురస్కార గ్రహీతలకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సమాజంలో సేవా భావంతో పనిచేస్తున్న సంఘాలు, సంస్థల సేవ ప్రశంసనీయమన్నారు. అదే సమయంలో పావగడ హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించిన ఆయన, పేదలు, నిరాశ్రయులు, అసహాయులకు అండగా నిలుస్తున్న హెల్ప్ సొసైటీ సేవా కార్యక్రమాలు ఇతర సంఘాలు, సంస్థలకు ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రాజ్యోత్సవ పురస్కార గ్రహీతలు హోమ నాగరాజ్, సిద్ధాపుర మరిస్వామి, కరునాడ పురస్కారానికి ఎంపికైన లోకేశ్ పాళేగార్, తాలూకా రాజ్యోత్సవ పురస్కార గ్రహీతలు యూనస్, అమర్, ఓంకార్ నాయక్, శ్రీమతి సంధ్య, పాత్రికేయులు శ్రీనివాసులు.ఎ, రాజ్‌కుమార్, పౌర సేవా ఉద్యోగులు రాజ నరసప్ప, మారప్పలను సన్మానించి గౌరవించారు. కార్యక్రమంలో లోకేశ్ పాళేగార్, సిద్ధాపుర మరిస్వామి, స్టూడియో అమర్, పాత్రికేయుడు శ్రీనివాసులు మాట్లాడారు. హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్, శమీవృక్ష కమిటీ సత్య లోకేశ్, ఆటో డ్రైవర్ల సంఘం బేకరీ నాగరాజ్, నరేశ్, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. కన్నడ అభిమానులు, ప్రముఖులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై... చలో ఢిల్లీ.

.... పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి పెడబల్లి బాబా, మండల కన్వీనర్ కమాల్ భాష.




గోరంట్ల నవంబర్ 16 సీమ వార్త గోరంట్ల మండల కేంద్రం లో సివిల్ సప్లై గోడౌన్ వద్ద చలో 1నా ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెడబల్లి బాబా సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ భాష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనం 42,000 చెల్లించాలని,స్కీం వర్కర్ ను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కార్మికులందరికీ ఉపాధి భద్రత కల్పించాలని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్ సివిల్ సప్లై అమాలి యూనియన్ నాయకులు గంగాధర్, బాబావాలి శ్రీనివాసులు ముస్తక్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీ కి సింగిల్ గా నిలిచారు.. బరిలో పోరుకు సిద్ధమయ్యారు.

.... మందలపల్లి నుంచి నంద వరలక్ష్మి, వానవోలు తండా నుంచి రంగ్లా నాయక్.

... సర్పంచ్ అభ్యర్థులను అభినందిస్తూ సన్మానించిన... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.



కొత్త సర్పంచ్.. కొత్త ఆలోచన.

క్రిష్ణాపాడులో మోగిన మార్పు నినాదం

మార్పు ఇక్కడి నుంచే మొదలవ్వాలి - జేసీ ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి నవంబర్ 16 సాయంకాలం (సీమ వార్త): తాడిపత్రి నియోజకవర్గంలోని క్రిష్ణాపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది. "మార్పు క్రిష్ణాపాడు నుంచే మొదలవ్వాలి!" అంటూ ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీ గ్రామ ప్రజలను, యువతను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఈ ఫ్లెక్సీలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి చిత్రంతో పాటు "కొత్త సర్పంచ్ – కొత్త ఆలోచన – కొత్త గ్రామం" అనే ఫ్లెక్సీ దర్శనమిస్తోంది. "ఎన్నాళ్ళు ఇదే నా మారాలి? ఈసారి కొత్త ఆలోచన!" అని పేర్కొంటూ, గ్రామ అభివృద్ధికి పాత పద్ధతులు కాదు, కొత్త ఆలోచనలు కావాలని ఫ్లెక్సీ ద్వారా పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ముందుకు రావాలని, ఊరి భవిష్యత్తును తామే చేతుల్లోకి తీసుకోవాలని కోరారు. ఫ్లెక్సీలో మరో ఆసక్తికరమైన నినాదం కూడా ఉంది. "ఇది నా స్వయక్తం, నా తరుపున నిలబడే వారికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి!" అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి గ్రామ ప్రజలను కోరినట్లు ఫ్లెక్సీలో పేర్కొన్నారు. క్రిష్ణాపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయని, కొత్త సర్పంచ్ వస్తేనే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గ్రామస్తులు అంటున్నారు. ఫ్లెక్సీ చూసిన గ్రామ యువత "ఈసారి మార్పు ఖాయం, యువతే గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తారు" అంటూ సంబరపడుతున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ ఫ్లెక్సీ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. "క్రిష్ణాపాడు నా గ్రామం లాంటిది. ఇక్కడి నుంచి మొదలయ్యే మార్పు తాడిపత్రి నియోజకవర్గం మొత్తానికి ఆదర్శంగా నిలవాలి" అని జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నట్లు సన్నిహితులు తెలిపారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో క్రిష్ణాపాడు నుంచే మార్పు మొదలవుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.





గోరంట్ల నవంబర్ 16 సీమ వార్త గోరంట్ల మండలంలో జరగబోవు స్థానిక పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో మందలపల్లి సర్పంచ్ అభ్యర్థి గా నందవరలక్ష్మి మరియు వానవోలుతాండ సర్పంచ్ అభ్యర్థిగా రంగ్లానాయక్ ని ఆ పంచాయతీ నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుత్తాబాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ సన్మానించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్,పాలసముద్రం, గోరంట్ల,సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువుచంద్ర,గోపాల్ రెడ్డి,5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్, భాస్కర్ రెడ్డి, కన్నారెడ్డి, జయరామిరెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవినాయక్, తెలుగుయువత మండల అధ్యక్షులు అచ్యుత్ చౌదరి,ఈశ్వరయ్య, రమణ, వెంకట్రామ్ నాయక్,రాజు, కార్తీక్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ పదవి ముస్లింల ఆత్మగౌరవం





హిందూపురం నవంబర్ 16 సీమ వార్త. హిందూపురంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిపై ముస్లిం ఐక్యవేదిక గళమెత్తింది. వైస్ చైర్మన్ పదవి ముస్లింల ఆత్మగౌరవానికి ప్రతీక అంటూ ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు తమ డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చారు. జామియా మసీదు పెద్దలు, మౌలానాలు కలిసి ముస్లిం సమాజానికి వైస్ చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. ఈ మేరకు చైర్‌పర్సన్ మంజునాథ్‌తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావుకు తమ విజ్ఞప్తిని అందజేశారు. హిందూపురం మున్సిపల్ రాజకీయాల్లో వైస్ చైర్మన్ పదవి అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.వైస్ చైర్మన్ పదవి ముస్లింల ఆత్మగౌరవం అనే నినాదంతో జామియా మసీదు పెద్దలు, మౌలానాలు, ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు తమ అభ్యర్థనను వినిపించారు.గత సంప్రదాయాలను కొనసాగిస్తూ హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ముస్లిం సమాజానికి కేటాయించాలని వారు కోరుతున్నారు.ముస్లిం సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో ముస్లిం ఐక్యవేదిక పెద్దలు, జామియా మసీదు ప్రతినిధులు, మౌలానాలు కలిసి చైర్‌పర్సన్ మంజునాథ్‌కు, వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావుకు తమ అభ్యర్థనను తెలియజేశారు.ఇది కేవలం పదవి కోసం చేస్తున్న అభ్యర్థన మాత్రమే కాదని, హిందూపురంలో 40% కౌన్సిలర్లు ఉన్నారని ముస్లిం సమాజ గౌరవానికి సంబంధించిన అంశమని ఐక్యవేదిక ప్రతినిధులు పేర్కొంటున్నారు.

జనసేనలో క్షేత్రస్థాయి లీడర్ షిప్ పటిష్టం.

.... పవన్ నాయకత్వం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరిన విద్యావంతులు, యువత.

... పాల్గొన్న....నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వాసగిరి మణికంఠ.



గుంతకల్లు నవంబర్ 16 సీమ వార్త. అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి.సి. వరుణ్, గుంతకల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తల్లూరి సమక్షంలో గుంతకల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, గోల్డ్ స్మిత్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.జె. రవికుమార్ (రవీంద్ర), రాయలసీమ రాయల్ కాపునాడు ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ,బోయ హనుమేష్ రావు, వెంకటేష్,రవీంద్ర, రాజు కంసల, షేక్ బాబా సహా వివిధ రంగాలకు చెందిన సుమారు 20 మంది విద్యావంతులు, యువత జనసేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా శ్రీ రామ్ తల్లూరి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా పనిచేస్తున్న జనసేన పార్టీ, పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం, ఆశయాలు, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత దేశవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు.వివిధ రంగాలకు చెందిన నాయకులు, యువత పెద్ద సంఖ్యలో జనసేనలో చేరడం పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడే నాయకులకు, యువతకు, సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ జనసేన పార్టీ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతుందని పేర్కొన్నారు.గుంతకల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజాసేవే పరమావధిగా మరింత మంది యువతను, విద్యావంతులను పార్టీలోకి ఆహ్వానిస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ



నల్లమాడ:నవంబర్16 (సీమ వార్త): మండలంలోని 14 పంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించను నట్లు ఎంపీడీవో డి.అంజినప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొండ క్రింద తండా,వేల మద్ది,యర్రవంకపల్లి పంచాయతీలకు యర్రవంక పల్లెలోనే స్వర్ణ గ్రామ సచివాలయంలో, కురమాల, మసకవంకపల్లి, దొన్నికోట,పులగంపల్లి పంచాయతీల సంబంధించి దొన్నికోటలోనే జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో, నల్లమాడ,పేమ్మ నకుంటపల్లి తండా, గోపేపల్లి పంచాయితీలకు నల్లమాడలోని వెలుగు కార్యాలయంలో,చారుపల్లి, పాత బత్తలపల్లి,రెడ్డిపల్లి, వంకరకుంట పంచాయతీలకు రెడ్డిపల్లి లోనే స్వర్ణ గ్రామ సచివాలయంలో నామినేషన్లు స్వీకరించినునట్లు ఎంపీడీవో తెలిపారు.

గడ్డి వాము అగ్నికి ఆహుతి.. రైతుకు రూ.2 లక్షల నష్టం

యాడికి, నవంబర్ 16 (సీమ వార్త) యాడికి మండలం తిరునంపల్లి గ్రామానికి చెందిన రైతు కాకర్ల రాజారెడ్డికి చెందిన గడ్డి వాము ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో గడ్డి వాము పూర్తిగా దగ్ధమై రైతుకు సుమారు రూ.2 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. స్థానికుల కథనం ప్రకారం, గుర్తుతెలియని కారణాలతో గడ్డి వాములో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే గడ్డి వాము పూర్తిగా కాలిపోయింది. ఈ అగ్నిప్రమాదంతో పశువుల మేత కోసం నిల్వ ఉంచిన గడ్డి మొత్తం దగ్ధం కావడంతో రైతు కాకర్ల రాజారెడ్డి తీవ్ర నష్టాన్ని చవిచూశారు. సుమారు రెండు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని కాకర్ల రాజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు

విద్యార్థుల ఆరోగ్య భద్రతే లక్ష్యం:





....అంబేద్కర్ గురుకులంలో దోమతెరల పంపిణీ కార్యక్రమం

హిందూపురం నవంబర్ 16 సీమ వార్త. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, స్థానిక ఆటో నగర్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలికల)లో నేడు విద్యార్థినిలకు ఉచిత దోమతెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, మరియు చికెన్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ప్రబలే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగా విద్యార్థులకు దోమ తెరలను ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని హాస్టల్‌లో ఉండి చదువుకునే విద్యార్థులకు రాత్రి సమయాల్లో దోమల బెడద లేకుండా, కంటి నిండా ప్రశాంతమైన నిద్ర, తద్వారా చదువులో మెరుగైన ఏకాగ్రత అందించడమే ఈ పంపిణీ ప్రధాన ఉద్దేశ్యం మని వైద్యధికారిణి డా ఉషారాణి టెలియజేశారు.ఈ కార్యక్రమంలోసత్యసాయి జిల్లా ఖంర్ మలేరియా ఆఫీసర్ శ్రీ లక్ష్మినాయక్ గారు మాట్లాడుతూ దోమ తేరల వాడకం ద్వారా ప్రణాంతక వ్యాధులనుండి రక్షణ, ప్రశాంతమైన నిద్ర చదువుపై ఏకాగ్రత, హాజరుశాతం పెరుగడం జరుగుతాయనితెలియ జేశారు అనంతరం ప్రిన్సిపాల్ నాగమణి గారు మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. విద్యార్థులు శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని మరియు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని హితవు పలికారు.తరువాత పరిశుభ్రతా నిర్వహణపై తీసుకుంటున్న చర్యలపై వివరించారు తరువాత మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ దోమతెరలు విద్యార్థులందరు సక్రమంగా వాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంకా వైద్యసిబ్బంది ,వెంకటేశ్వర్లు, రాఘవేంద్రనాయుడు, ముస్తఫా, భాస్కర్,తిమ్మక్క, పద్మజ తదితరులతోపాటు ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

రోడ్డు ప్రమాదం: ఉపాధ్యాయుడు శివకుమార్ మృతి.



పావగడ: నవంబర్ 16సీమవార్త పావగడ: రోడ్డు గుంతలో ద్విచక్ర వాహనం పడి తీవ్రంగా గాయపడిన పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల (హైస్కూల్ విభాగం) సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు శివకుమార్ (49) తుమకూరులోని శ్రీదేవి ఆసుపత్రిలో సోమవారం తుదిశ్వాస విడిచారు. తాలూకాలోని బెల్లబట్టలు గ్రామానికి చెందిన శివకుమార్ ఉపాధ్యాయుడిగా అద్భుతమైన సేవలందించి ఎంతో పేరు తెచ్చుకున్నారు. తాలూకాలోని ఉపాధ్యాయులందరితో మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉండేవారు. నవంబర్ 9న పని నిమిత్తం తుమకూరు వెళ్లిన ఆయన, తుమకూరు నుంచి పావగడకు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. పట్టణంలోని తుమకూరు రోడ్డు శివారులో ప్రధాన రోడ్డుపై గుంత పడి ఉండగా, ఆ గుంతలో వాహనం పడి ఆయన కింద పడిపోయారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఆయనను వెంటనే తాలూకా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తుమకూరులోని శ్రీదేవి ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఆయన చికిత్స ఫలించక మృతి చెందారు.

మృతుడు భార్య, ఇద్దరు పిల్లలను వదిలి వెళ్లారు.

విషయం తెలిసిన తర్వాత తాలూకా ప్రాథమిక, ఉన్నత విద్యా సంఘం పదాధికారులు, తాలూకాలోని సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులందరూ, జి .జె.సి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి నరసమ్మ, ఎస్‌డీఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు మృతుడికి సంతాపం తెలిపి, దేవుడు కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఈ రోడ్డు దారుణ పరిస్థితిపై గత నెలలోనే మీడియాలో విస్తృతంగా కథనాలు వచ్చాయి. అయినప్పటికీ తాలూకా యంత్రాంగం గానీ, పీడబ్ల్యూడీ ఉన్నతాధికారులు గానీ స్థలానికి వచ్చి పరిశీలించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బొమ్మనహాల్ మండలంలో రెండో రోజు ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ

రెండో రోజు 75 మంది సర్పంచ్ అభ్యర్థులు, 165 మంది వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు

రెండు రోజుల్లో 106 సర్పంచ్, 204 వార్డు సభ్యుల నామినేషన్లు

ఐదు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు.. పోలీసుల గట్టి బందోబస్తు







బొమ్మనహాల్, నవంబర్ 16 (సీమ వార్త): బొమ్మనహాల్ మండలంలో రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. మండలవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐదు నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తమ నామినేషన్లను దాఖలు చేశారు. రెండో రోజు మండలంలో మొత్తం 75 మంది సర్పంచ్ అభ్యర్థులు, 165 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీవో విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గౌరీశంకర్ వెల్లడించారు.

రెండు రోజుల్లో 310 నామినేషన్లు

మండలవ్యాప్తంగా మొదటి రోజు, రెండో రోజు కలిపి మొత్తం 106 మంది సర్పంచ్ అభ్యర్థులు, 204 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. రెండు రోజుల్లోనే మొత్తం 310 నామినేషన్లు నమోదయ్యాయి. మొదటి రోజుతో పోలిస్తే రెండో రోజు నామినేషన్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మరింత పెరిగింది. ఉదయం నుంచే వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ అనుచరులు, అభిమానులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీలుగా నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. పలువురు అభ్యర్థులు తమ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు తమ మద్దతుదారులను వెంట తీసుకొని నామినేషన్ల కార్యక్రమానికి తరలివచ్చారు. దీంతో నామినేషన్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది ముందస్తు ఏర్పాట్లతో విధులు నిర్వహించారు. అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఐదు నామినేషన్ కేంద్రాల్లోనూ ఎన్నికల సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించడంతో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మరోవైపు నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. బొమ్మనహాల్ మండల ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో ఐదు నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి భద్రతా చర్యలు చేపట్టారు. అభ్యర్థులు, వారి అనుచరులు నిబంధనలు పాటించేలా పోలీసులు పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగా, పోలీసుల పర్యవేక్షణలో రెండో రోజు నామినేషన్ల కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతుండగా, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు.

వైసీపీ అభ్యర్థిగా మంజునాథ్ నామినేషన్ దాఖలు




డి.హీరేహాల్, నవంబర్ 16 (సీమవార్త): డి.హీరేహాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సింగాడి మంజునాథ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి, శ్రీ బాలాంజనేయ స్వామి, శ్రీ దేవమ్మ దేవి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ ఆశీస్సులు పొందారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గ యువ నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు డి.హీరేహాల్ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సింగాడి మంజునాథ్‌కు మద్దతు తెలిపారు.

కొత్త రాయుడు స్వామి ఆలయంలో 14 లక్షలతో ముఖ మండపం ఆర్చ్ ప్రారంభం

పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులు

తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాలు పంపిణీ



యాడికి, నవంబర్ 16 (సీమ వార్త) యాడికి మండలం కమలపాడు పంచాయతీ కొండల్లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ భూదేవి సమేత కొత్త వెంకటరమణ స్వామి (కొత్త రాయుడు స్వామి) ఆలయ ప్రాంగణంలో 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ముఖ మండపం ఆర్చ్ ను ప్రారంభించారు. కొట్టాలపల్లికి చెందిన సోమిశెట్టి కొత్త రాయుడు కుమారుడు పెద్ద భాస్కర్, రమణమ్మ, యశోద కుటుంబ సభ్యులు ఈ ఆర్చ్ ను నిర్మించారు. భూమి పూజ చేసిన మూడు నెలల లోపల తమిళనాడుకు చెందిన శిల్పి నాగరాజు నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆలయ ప్రధానార్చకుడు హరి స్వామి ఆధ్వర్యంలో హోమాలు, జపాలు, పూజా కార్యక్రమాలన్నీ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గంగవరం కుటుంబ సభ్యులు చంద్రయ్యశెట్టి, శేఖర్, రాజేష్ సూచనల మేరకు ఇంత త్వరగా కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. శేఖర్, రాజేష్ మాట్లాడుతూ ఇప్పటికి కొత్త రాయుడు స్వామి గుడి ఆవరణంలో 50 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, దాతలు ఇంకా ముందుకు వస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యమయ్య, పవన్, రాజా, స్వామి వారి భక్తులు, కొట్టాలపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రగతిశీల లో...."అరుణ్"నోదయం.

.....ఆర్‌పీఎస్‌ఎఫ్ జిల్లా నూతన కన్వీనర్ కో కన్వీనర్ గుండ్లపల్లి అరుణ్ కుమార్ ఎన్నిక.

...విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతాం.



పెనుకొండ నవంబర్ 16, సీమ వార్త. పెనుకొండ మండలంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం రాయలసీమ ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య కమిటీని ఎన్నుకోవడం జరిగింది.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం --నూతన కమిటీ రాయలసీమ ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య (ఆర్ పి ఎస్ ఎఫ్)జిల్లా నూతన కన్వీనర్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీని విశ్వనాథ్ వర్మ, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకురాలు లక్ష్మి ప్రకటించారు. జిల్లా నూతన కమిటీ కన్వీనర్‌గా సాకే నరేంద్ర, కో-కన్వీనర్లుగా గుండ్లపల్లి అరుణ్ కుమార్,నరసింహమూర్తి, నవదీప్,సభ్యులుగా తరుణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ రాయలసీమ ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య తన ఆశయాలను,లక్ష్యాలను మరవకుండా విద్యార్థుల హక్కుల సాధనకు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ విద్యార్థుల గొంతుకగా నిలుస్తామని స్పష్టం చేశారు.విద్యార్థుల హక్కులు,విద్యా అవకాశాలు,విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎక్కడా వెనుకడుగు వేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ నూతన కమిటీకి విద్యార్థులు,యువత, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు అందించి విద్యార్థి ఉద్యమ బలోపేతానికి సహకరించాలని కమిటీ కన్వీనర్ సాకే నరేంద్ర, కో-కన్వీనర్లు గుండ్లపల్లి అరుణ్ కుమార్ నవదీప్,నర్సింహమూర్తి కమిటీ సభ్యులు తరుణ్, సాయి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కమిటీ విద్యార్థుల హక్కుల కోసం బాధితుతో పని చేయాలన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతకు భరోసా ఏదీ

ఉపాధ్యాయుడిపై చర్యలకు విద్యార్థి సంఘాల పట్టుబాటు



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (సీమవార్త): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న గణిత ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎస్.వి.వి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి పీటర్ మాట్లాడుతూ.. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పదో తరగతి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణపై శుక్రవారం బాధితురాలి కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుడితో పాటు ప్రధానోపాధ్యాయుడిని నిలదీశారని తెలిపారు. ఘటన వెలుగులోకి వచ్చి రెండు రోజులు గడిచినా సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేసి, ఘటనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఘటనపై స్పందించిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. డిప్యూటీ డీఈఓ శివప్రసాద్ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడిని విచారించారు. అనంతరం 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థినుల నుంచి రాతపూర్వకంగా వివరాలు సేకరించారు. బాధిత విద్యార్థిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల నుంచి కూడా ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి సమర్పిస్తామని డిప్యూటీ డీఈఓ శివప్రసాద్ వెల్లడించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న గణిత ఉపాధ్యాయుడు రెండు రోజులుగా సెలవులో ఉండటంతో ఆయనను విచారించలేకపోయామని తెలిపారు. విద్యార్థినుల భద్రతకు సంబంధించిన ఈ వ్యవహారంలో విద్యాశాఖ తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది.

నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు డిపాజిట్లను తీసుకెళ్లండి

ఎంపీడీవో రామారావు



అమలాపురం నవంబర్ 16 సీమవార్త మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీలు అభ్యర్థులుగా పోటీ చేసి మరల ఉపసంహరించుకున్న అభ్యర్థులు తాము చెల్లించిన డిపాజిట్ డబ్బులను ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లాలని ఎంపీడీవో రామారావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం కొంతమంది నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు డిపాజిట్ చెల్లించిన డబ్బులను తీసుకెళ్లారని మిగిలిన అభ్యర్థులు కూడా విచ్చేసి తమ డిపాజిట్లను తీసుకెళ్లాలని ఆయన కోరారు.

స్వతంత్రంగా సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తా ఆశీర్వదించండి

జిఎం శాంతవీరయ్య కోడలు స్వర్ణలత సోమశేఖర్ స్వామి



అమరాపురం నవంబర్ 16సీమవార్త అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నట్లు అమరాపురం జిఎం శాంత వీరయ్య కోడలు ఎం. స్వర్ణలత సోమశేఖర్ స్వామీ పేర్కొన్నారు. ఏ పార్టీల మద్దతు లేకుండా తాను స్వతంత్రంగా బరిలోకి అమరాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ బరిలో ఉంటున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా స్వర్ణలత సోమశేఖర్ స్వామి తెలిపారు. తాను నిస్వార్థ సేవకుడిగా మా తండ్రి కాలం నుండి ఇప్పటివరకు అమరాపురం గ్రామపంచాయతీ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలను అందించామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం కల్పించాలని, మా తండ్రి శాంత వీరయ్య కాలం నుండి కేవలం ప్రజల మధ్య సేవ చేయడానికి అవకాశం వచ్చిందని ఇప్పుడు ప్రత్యక్షంగా సర్పంచ్ స్థానానికి పోటీ చేయడానికి రిజర్వేషన్ రావడం ద్వారా ప్రజల ఆశీస్సులు, అందదండలకోసం పోటీ చేస్తున్నట్లు ప్రజలు సహృదయంతో ఆశీర్వదించాలని కోరారు.

రామేశ్వరంలో శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు



ప్రొద్దుటూరు, నవంబర్ 16 (సీమవార్త): కార్తీకమాసం తొలి సోమవారం, కోటి సోమవారం సందర్భంగా స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవి, హనుమత్ లింగేశ్వర స్వామి, పార్వతీదేవి మూలవిరాట్టులకు గోక్షీర, పంచామృతాలతో అభిషేకాలు చేసి పుష్పాలతో అలంకరించారు. అనంతరం మహా నివేదన, మహా మంగళహారతి సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రమాద బాధితులను పరామర్శించిన నూతన కౌన్సిలర్



మడకశిర నవంబర్ 16 సీమ పట్టణంలోని ఎస్సి కాలనీ 11వ వార్డుకి చెందిన టీడీపీ నాయకుడు కో బూత్ ఇంచార్జ్ ఆటో బాబు వల్ల అమ్మ తిప్పమ్మ గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేక హిందూపూర్ శ్రీ రాధాచంద్ర హాస్పిటల్ లో సర్జరీ చేపించుకోవడం జరిగింది. విషయం తెలుసుకొని సోమవారం పరామర్శించిన 9వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ఆదినారాయణ, కిషోర్ తదితరులు ఉన్నారు.

కార్తీక తొలి సోమవారం.. శివాలయాలకు పోటెత్తిన భక్తులు



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (సీమవార్త): కార్తీకమాసం మొదటి సోమవారం, కోటి సోమవారం సందర్భంగా పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, గోపూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళా భక్తులు సామూహికంగా కేదార నోములు ఆచరించారు. సాయంత్రం ఆలయంలోని మెరవణి కార్యక్రమంతో పాటు ఆకాశదీప పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి దీపారాధనలు చేశారు. అనంతరం శ్రీమతి రమారావి కలియుగంలో భక్తిమార్గం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రవచనం చేశారు. రోజంతా జరిగిన పూజా కార్యక్రమాల్లో వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి కె.వి. రమణ, అర్చకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

నామినేషన్లకు సిద్ధం కండి.. ఎస్ఐ సుధాకర్ యాదవ్



సోమందేపల్లి నవంబర్ 16 సీమ వార్త సోమందేపల్లి మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 23 వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు. పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఓటరు వివరాలు, కుల ధ్రువీకరణ పత్రం, డిపాజిట్ రసీదు తదితర పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయాలని ఎస్ఐ కోరారు.

మకాసి వెంకటేశులుకు మద్దతుగా భారీ ర్యాలీ



డి.హీరేహాల్, నవంబర్ 16 (సీమవార్త): డి.హీరేహాల్ మండల సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ తరఫున పోటీ చేస్తున్న మకాసి వెంకటేశులుకు మద్దతుగా సోమవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శివలింగ స్వామి మఠం నుంచి ప్రారంభమైన ర్యాలీలో గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పసుపు కండువాలు ధరించి, పార్టీ జెండాలు చేతబూనిన శ్రేణులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా ముందుకు సాగారు. మహిళలు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు మకాసి వెంకటేశులుకు మద్దతుగా నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ ర్యాలీలో ఆర్యవైశ్య సంఘం చైర్మన్ నాగళ్లి రాజు, నూతన జెడ్పీటీసీ బోయ వన్నూరస్వామి పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు పత్తి ఆంజనేయులు, కనికిరి వన్నూరస్వామి, మాజీ సర్పంచ్ కురుబ తిప్పేస్వామి, డిష్ దేవ, నాగయ్య, మకాసి బసవరాజు, వడ్డే మారెన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మకాసి వెంకటేశులుకు తమ మద్దతు ప్రకటించారు.

భక్తిశ్రద్ధలతో రతనాల వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు



ప్రొద్దుటూరు, నవంబర్ 16 (సీమవార్త): కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పాత మార్కెట్‌లో ఉన్న లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం (అన్నాచెల్లెళ్ల ఆలయం)లో భక్తిశ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మూలవిరాట్టులైన లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారికి గోక్షీర, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పుష్పాలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, మహా నివేదన సమర్పించి మహా మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రవణా నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు.

కురవల్లి సర్పంచ్ అభ్యర్థిగా బాపురం జగదీశ్వర్ రెడ్డి నామినేషన్ దాఖలు





బొమ్మనహాల్, నవంబర్ 17 (సీమ వార్త): రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బొమ్మనహాల్ మండలం కురవల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బాపురం జగదీశ్వర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం తన అనుచరులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. తమ అభ్యర్థికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచినట్లు అభ్యర్థి వర్గీయులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణ తమకు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా సీనియర్ నాయకులు ఎస్. జయరామరెడ్డి, బాపురం చిదంబరరెడ్డి, వెంకటేశులు, సరాయి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపారు.

అయ్యప్ప సన్నిధానానికి పూజా సామాగ్రి వితరణ



ఓబుళదేవరచెరువు (నవంబర్17)సీమవార్త: ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ మణికంఠ స్వామి ఆలయ భక్తులకు పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని... మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాంవలి పూజాసామాగ్రిని ఆలయ అర్చకులు పచ్చార్ల ఆంజినేయులు నాయుడు కి అందజేశారు. ఈసందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 160 మంది అయ్యప్ప మాల దారులకు బిక్ష ఏర్పాటు చేశారు.గత 14 ఏళ్లుగా అయ్యప్పస్వామి ఆలయానికి నిజాంవలి పూజా సామాగ్రి అందజేయడం, అన్నదానం ఏర్పాటు చేయడంపై అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివరాం ప్రసాద్ రెడ్డి,గజ్జల శ్రీనివాసుల రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ఆధ్యాత్మిక వక్త నాగేశ్వరయ్య శెట్టి, రెవెన్యూ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


శివునికి గంగా జలాభిషేకం.





పెనుకొండ నవంబర్ 16 సీమవార్త. పట్టణంలోని బోగసముద్రం చెరువు వద్ద ఉన్న మహాధ్యాన యోగేశ్వర స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.కార్తీక మాసంలో వచ్చే కోటి సోమవారం అత్యంత పవిత్ర మైనదిగా భావిస్తారు.శివుడికి అభిషేకం, దీపారాధన, చేస్తే కోటి రెట్ల ఫలితాలు లభిస్తాయని పండితుల అభిప్రాయం శివలిగానికి బిల్వపత్రం సమర్పించి ఓం నమశివాయ అంటూ శివుడిని భక్తులు ఆరాధించారు.దీనివల్ల పాపవిముక్తి, మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తుల నమ్మకం. ఉదయాన్నే భక్తులు శివాలయం కు వెళ్లి శుద్ధ జలముతో శివలింగానికి అభిషేకాలు చేశారు.

మాగే చెరువు సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ కార్యకర్త గౌతమి నరసింహమూర్తి ఎంపిక



సోమందేపల్లి నవంబర్ 16 సీమ వార్త మండల కేంద్రంలోని మాగే చెరువు గ్రామ పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ కార్యకర్త గౌతమి నరసింహమూర్తిని ఎంపిక చేశారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీకి అందించిన సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు అవకాశం కల్పించినందుకు మంత్రి సవితమ్మకు పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరూ సహకరించి తనను సర్పంచ్‌గా గెలిపించాలని గౌతమి నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు.

నాగలాపురం సర్పంచ్ ఎన్నికల బరిలో బోయ ఉష



డి.హీరేహాల్ నవంబర్ 16 సీమవార్త : మండలంలోని నాగలాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ మద్దతుతో బోయ ఉష పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనతో పాటు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న పది మంది అభ్యర్థులకు కూడా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానని బోయ ఉష తెలిపారు.

గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు నివాళులు





పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త): స్థానిక గ్రంథాలయంలో సోమవారం 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పులివెందుల గ్రంథాలయ ఉద్యమ కారులు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, అయ్యంకి వెంకట రమణయ్య రంగనాధన్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ నరసమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ..

29న పోలింగ్,అదే రోజు కౌంటింగ్



ఓబులదేవరచెరువు (నవంబర్17)సీమవార్త: గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి రెండో విడత ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు సర్పంచ్ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. 21వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపట్టనుండగా,24వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనుంది.అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు.ఈ నెల 29వ తేదీన పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. మండలంలోని నాలుగు కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ ఉంటుంది ఓబులదేవరచెరువు మండలంలోని గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించే కేంద్రాలను ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి వెల్లడించారు.అల్లాపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అల్లాపల్లి తో పాటు తంగేడుకుంట, సున్నంపల్లి పంచాయతీలకు చెందిన సర్పంచ్ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు.తిప్పేపల్లి, మామిళ్లకుంట్లపల్లి గ్రామపంచాయతీలకు సంబంధించి ఓబులదేవరచెరువు ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నారు. మిట్టపల్లి,టీకుంట్లపల్లి, వెంకటాపురం, ఇనగలూరు పంచాయతీలకు సంబంధించి ఇనగలూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ నిర్వహించనున్నారు.అదేవిధంగా చింతమానుపల్లి, దబురువారిపల్లి, శేషయ్యగారిపల్లి తండా,కొండకమర్ల గ్రామపంచాయతీలకు సంబంధించి కొండకమర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.రెండో విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో రాజకీయ వాతావరణం నెలకొంది.సర్పంచ్ పదవులను దక్కించుకునేందుకు ఆశావహులు సమాయత్తమవుతుండగా,ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక, బలాబలాల అంచనాల్లో నిమగ్నమయ్యారు. నామినేషన్ల స్వీకరణకు గడువు సమీపిస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ప్రధాన పార్టీలైన తెలుగుదేశం,వైసిపి నాయకులు తమ బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెట్టారు.

ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. గ్రామాల్లో సోదరభావం చెదరకూడదు!

లేపాక్షి నవంబర్ 16 సీమ వార్త: గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ఒక భాగమని, ఎన్నికల సందర్భంగా రాజకీయ అభిప్రాయాలు వేరైనా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం ఎప్పటికీ కొనసాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.సర్పంచ్ ఎన్నికల కోసం అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య మనస్పర్థలు రావడం, చిన్నచిన్న విషయాలకే గొడవలకు దిగడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ గ్రామాల్లో ప్రజల మధ్య ఉన్న అనుబంధాలు, ఆప్యాయతలు శాశ్వతంగా ఉండాలని కోరుతున్నారు.ఎవరికి వారు తమకు నచ్చిన అభ్యర్థికి మద్దతు తెలిపే స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఇతరుల అభిప్రాయాలను గౌరవిస్తూ మర్యాదపూర్వకంగా మెలగాలని పిలుపునిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి.. గ్రామాల్లో మాత్రం ఐకమత్యం, స్నేహం, సోదరభావం ఎల్లప్పుడూ కొనసాగాలి. గెలుపోటముల కంటే మనుషుల మధ్య బంధాలే గొప్పవని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరుతున్నారు.

ఘనంగా నారాయణ స్పోర్ట్స్ కార్నివల్

-చిన్నారుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించాలి



పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త): స్థానిక నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో స్పోర్ట్స్ కార్నివల్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాబున్ని, ఏజీఎం కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాబున్ని మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆటలపై ఆసక్తి పెంపొందించుకోవడం వల్ల క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఏకాగ్రత అలవడతాయని తెలిపారు. చిన్నారుల గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హరిత వెన్నపూస మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.



హిందూపురం: నవంబర్ 16 సీమ వార్త. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ సూచించారు. సోమవారం పట్టణ సమీపంలోని ఐకాన్ జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత బచ్ పన్ అభియాన్ లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టరీత్యా బాల్యవివాహాలను నిషేధించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేస్తే అలాంటి సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. దీనికి తోడు 14 సంవత్సరాల లోపు బాలబాలికలందరకి ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తున్నట్లు తెలిపారు. బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుంటే వెంటనే ఆ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని మంచి నిర్ణయాలు తీసుకొని మంచి స్నేహితులతో చదువు పట్ల ఏకాగ్రతగా ఉంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి మేధస్సు ఉంటుందని, దాన్ని సరైన మార్గంలో ఉంచి చదువుపై దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకోర్చి విద్యాభ్యాసం కోసం పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకొని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులపై కూడా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవిచంద్ర, జగదీష్, కళాశాల ప్రిన్సిపాల్ బైరిశెట్టి, పిఎల్వీలు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు 48 రోజులు అన్నదానం.

.....ఈ నెల 18 నుండి జనవరి 5 వరకు 48 రోజులు అయ్యప్ప స్వాములకు అన్నదానం.

.... పురం లో...కరపత్రాలు విడుదల



హిందూపురం నవంబర్ 16 సీమ వార్త. శ్రీ అయ్యప్ప స్వామి కరుణా కృపా కటాక్షాలతో దాతల దాతృత్వం తో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమమం నవంబర్ 18 తేదీ నుంచి జనవరి 05 వ తేదీ 48 రోజులు పాటు బెంగళూరు రోడ్డు లో వెలసివున్నా అయ్యప్ప దేవాలయం అన్నదాన భవన్ లో నిర్వహిం చడం జరుగుతుందని అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. స్వామి వారి ఆలయం లో కరపత్రాలను భక్తులు నడుమ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురు స్వామి కీర్తిశేషులు బాలన్ గురుస్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో గత 16 ఏళ్ల నుంచి దాతల సంపూర్ణ సహకారంతో ఈ మహోత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న మన్నారు. మాల ధారణ చేసిన భక్తాదులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాళ్ల దీక్షా సజావుగా జరగడానికి శాస్త్రీయబద్ధంగా ధర్మానుసారం బిక్ష స్వీకరించబడే విధానాన్ని కొనసాగిస్తూ దాతలే భిక్ష అందించే వారుగా వారి నుంచి స్వీకరించి ఈ కార్యక్రమం నిర్వహించడశే జరుగుతుందన్నారు. మాలధారణ చేయు భక్తాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నంబూరు శంకర్ గురుస్వామి రవి టాగూర్ కమిటీ సభ్యులు శ్రీరాములు సంజీవ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ ఫిలిం పోటీలలో బహుమతి పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు.

జిల్లా కలెక్టర్ నుండి 20వేల బహుమతి.



హిందూపురం: నవంబర్ 16 సీమ వార్త. స్థానిక యన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎల్. అంజలీదేవి అభినందించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి షార్ట్ ఫిలిం పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానం పొంది, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 20వేల రూపాయల బహుమతి పొందిన కళాశాల విద్యార్థులు గౌతమి నవిత, నిఖిత దుర్గ, రిస్పారాణి లను అభినందించారు. మహిళల అక్రమ రవాణాపై జిల్లాస్థాయిలో షార్ట్ ఫిలిం ప్రదర్శించినందుకు గాను కలెక్టర్ నుంచి ప్రశంసలు అందుకున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. గెలుపొందిన విజేతలను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ని ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా. యశోద రాణి, అధ్యాపకులు నాగమణి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు అభినందించారు.

పారా స్పోర్ట్స్ సెలక్షన్స్ లో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన రామచంద్ర.



హిందూపురం: నవంబర్ 16 సీమ వార్త.. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు శ్రీ సత్య సాయి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ మరియు శాప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పారా స్పోర్ట్స్ ఎంపికలలో హిందూపురానికి చెందిన ఎ.రామచంద్ర తైక్వాండో క్రీడలో అద్భుతమైన ప్రతిభ కనబరి చారు. డిసెంబర్ 1.2,3 తేదీలలో విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిసారు. ఎంపికైన రామచంద్ర ను శ్రీ సత్య సాయి జిల్లా క్రీడా శాఖాధికారి కిషోర్, ఎస్ ఎస్ ఏ కోఆర్డినేటర్ పుల్లన్న, శాప్ కోచ్లు ప్రతాప్, ఓం ప్రకాష్ మరియు తైక్వాండో కోచ్ రాజేష్ తైక్వాండో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కె.శాంతరాజ్ తదితరులు అభినందించారు.

అట్టహాసంగా రాజీవ్ కాలనీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్

టీడీపీ అభ్యర్థిగా అవుకు హరి నామినేషన్ దాఖలు



అనంతపురం, నవంబర్ 16 సీమ వార్త. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండలం, రాజీవ్ కాలనీ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మద్దతుతో అవుకు హరి సోమవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లే ముందు అవుకు హరి గ్రామంలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి పురవీధుల గుండా ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.రాజీవ్ కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచినట్లు అవుకు హరి పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంతో రాజీవ్ కాలనీలో ఎన్నికల సందడి నెలకొంది.

వైభవంగా చౌడేశ్వరి దేవి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

-రూ.15 లక్షలతో నిర్మాణం

- మూడు రోజులపాటు ఆధ్యాత్మిక వేడుకలు



పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త): లింగాల మండల పరిధిలోని వెలిదండ్ల గ్రామంలో దాతల సహకారంతో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు గరుడాద్రి సోమశేఖర్ శర్మ, అరుణాచల శర్మ ఆధ్వర్యంలో సోమవారం చివరి రోజు ప్రత్యేక పూజలు, మండపారాధన, అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, శిఖర ధ్వజ కుంభాభిషేకం, పూర్ణాహుతి, మహా మంగళహారతి, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేపట్టారు. మహాత్మాగాంధీ పాఠశాల విద్యార్థుల కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, దాతలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఘన సన్మానం



పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త):పులివెందుల లోని పురాణ ప్రసిద్ధి చెందినటువంటి శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ముఖ్యంగా ఆలయంలోని ప్రహరీ గోడ చుట్టూ విద్యుత్ పైప్ లైన్, ఎల్ఈడి లైట్ల ఏర్పాటు నిర్మాణంకు సుమారు లక్ష రూపాయలు తో చేయించారు. అలాగే ఆలయ ప్రాంగణం, ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న సుందరీకరణ పనులను, జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాలను, ఆలయ వెలుపల ఉన్న ప్రహరీ గోడ చుట్టూ ఉన్న కంప చెట్లు ఇతర నిర్మాణాల తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాలకు శ్రీశైలం దేవస్థాన మాజీ నెంబర్ గువ్వల గంగాధర్, రిటైర్డ్ డి ఈ సుధాకర్ రెడ్డి, ఏపీజీబీ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ జూటూరు గంగిరెడ్డి, రామట్ల పల్లె తుమ్మలూరు కరుణాకర్ రెడ్డి, అపోలో టైర్స్ అధినేత కుమ్మేత గురువిరెడ్డి, భారతి సిమెంట్ డీలర్ గజ్జల జగన్మోహన్ రెడ్డి, సుబ్బయ్య షాప్ నిర్వాహకులు చల్ల రమణ, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పెద్దపల్లి శ్రీనివాసులు, శ్రీ చైతన్య కళాశాలల అధిపతి ఆరవేటి నారాయణరెడ్డి, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు సహాయ సహకారాలు అందించారు. వీరికి ఆలయ ఈవో కెవి రమణ, ప్రధాన అర్చకులు తలముడిపి నవీన్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు చేయించి అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి స్వామివారి చిత్రపటాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ నైపుణ్యాలు.. యువతకు ఎన్ఏసీ అవకాశం



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (సీమవార్త): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ద్వారా వివిధ వృత్తుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. శిక్షణ పొందే వారికి ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధి కల్పనాధికారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలో ప్లంబర్ జనరల్, పైప్‌లైన్ ఫిట్టర్ కోర్సుల్లో 60 రోజుల శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మున్సిపల్ వైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభిస్తారని వెల్లడించారు. 19 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి పదో తరగతి, ఇంటర్, డిప్లొమా లేదా డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న వారు, నమోదు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, మెకానిక్, బోర్‌వెల్ సర్వేయర్, క్రేన్, ఎక్స్‌కవేటర్ ఆపరేటర్, సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటు, ఏసీ, రిఫ్రిజిరేషన్, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ నిర్వహణ తదితర 26 విభాగాల్లో శిక్షణ అందుబాటులో ఉందని వివరించారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్, రేషన్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, బ్యాంకు పాస్‌బుక్, ఫొటోలు సమర్పించాలన్నారు. నమోదు కోసం రూ.120 చలానా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం ప్రొద్దుటూరులో చిన్నకేశవులు 9985142155, 7989733085 నంబర్లను సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వ శిక్షణ అవకాశాలను వినియోగించుకుని స్వయం ఉపాధికి, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

పులకుర్తిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రేణుక నామినేషన్



డి.హీరేహాల్, నవంబర్ 16 (సీమవార్త): మండల పరిధిలోని వసగుడ్డం--పులకుర్తి గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో హెచ్.కె. రేణుక సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నాగలాపురం క్లస్టర్‌లోని నామినేషన్ కేంద్రానికి ఆమె భారీ ర్యాలీగా చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు వెంట రాగా, ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆమె భర్త హెచ్.కె. హనుమంతరెడ్డికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మురడి సర్పంచ్ బరిలో కూన్నూరు విజయలక్ష్మి



డి.హీరేహాల్ (అనంతభూమి): మండలంలోని మురడి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి వైఎస్సార్‌సీపీ మద్దతుతో కూన్నూరు విజయలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు మద్దతుగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిలిచారు. ఆలయ మాజీ చైర్మన్ పద్మనాభరెడ్డి, బెళుగుప్ప ఈశ్వర్‌రెడ్డి, కూన్నూరు బాబు, బసిరెడ్డి, కేబీ, సంజీవరెడ్డి, టీ.సంజీవరెడ్డి, చిదానందరెడ్డి, బెళుగుప్ప శివారెడ్డి, ఏరిస్వామిరెడ్డి, రవీంద్రరెడ్డి, టీ.గోపాల్, నరసింహారెడ్డి తదితరులు విజయలక్ష్మికి తమ మద్దతు ప్రకటించారు.

ప్రభుత్వ పాఠశాల వద్ద వున్న బుక్ స్టాల్లో క్రైస్తవ మత ప్రచారం.



విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తల తీవ్ర ఖండన .

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు.



ధర్మవరం నవంబర్ 16 సీమ వార్త ; ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ప్రభుత్వ పురపాలక ప్రాథమిక పాఠశాల ఎదురుగా మహిమ బుక్ స్టాల్ లో స్టేషనరీ వ్యాపారం చేసుకుంటూ విద్యార్థులకు ఉచితంగా బైబిల్ పుస్తకాలు పంపిణీ చేస్తూ, క్రైస్తవ మత ప్రచారం గత కొన్ని నెలలుగా చేస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవచూపి వాటిని అడ్డుకున్నారు. తల్లిదండ్రులు, మీడియాకు ఫిర్యాదు చేయడంతో అక్కడ చేరుకొని తల్లిదండ్రులు కూడా ఇది నిజమేనని మా పిల్లలకు ఇలాంటి పుస్తకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలను బుక్ స్టాల్ మహిళ చెప్పడంతో, విషయం తీవ్రతరం అయింది. తదుపరి ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ ఫిర్యాదులు అందడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బుక్ స్టాల్ నిర్వహిస్తున్న మహిళలకు తీవ్ర హెచ్చరికలు చేశారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సమావేశాన్ని నిర్మించి ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. చివరకు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వారికి కూడా ఈ సమాచారం అందడంతో అక్కడికి చేరుకొని తీవ్రంగా ఈ విషయాన్ని ఖండిస్తూ, టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుక్ స్టాల్ నిర్వహిస్తున్న మహిళను పిలిపించి గట్టిగా హెచ్చరికలు జారీచేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని టూ టౌన్ పోలీసులు తెలిపారు. గత కొన్ని నెలలుగా ఈ వ్యవహారం జరుగుతున్నా కూడా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మిన్న కుండా ఉండటం చర్చనీయాంశమైంది. ఏది ఏమైనా ప్రభుత్వ పాఠశాలలో



చదువు చెప్పాల్సిన చోట, ఇలాంటి మత ప్రచారం జరగడం సమంజసం కాదు అని పలువురు తెలిపారు. తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకొని ఆ పాఠశాల ఎదురుగా ఉన్నటువంటి బుక్ స్టాల్ ను పూర్తిగా మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గట్టిగా హెచ్చరించారు.

సూపర్ స్టార్ కృష్ణ జాతీయ సేవా పురస్కారం అందుకున్న ప్రొద్దుటూరు వాసి



ప్రొద్దుటూరు, నవంబరు 16, (సీమవార్త): సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రొద్దుటూరుకు చెందిన పోతిరెడ్డి ప్రకాష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. గుంటూరులో ఆదివారం నిర్వహించిన 8వ సమాజ సేవకుల ఆత్మీయ సమ్మేళనంలో సూపర్ స్టార్ కృష్ణ పేరిట జాతీయ సేవా పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. అఖిల భారత ఎన్జీవో వెల్ఫేర్ అసోసియేషన్, కె.వి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కొడవటికంటి బాలరాజు ఆధ్వర్యంలో గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సేవా సంస్థల ప్రతినిధులు, సమాజ సేవకులను ఈ సందర్భంగా సత్కరించారు. తమకు చేతనైనంతలో పేదలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని బాలరాజు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ఫ్యాన్స్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పోతిరెడ్డి ప్రకాష్ రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి కె.వి.ఆర్. ఫౌండేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పురస్కారం అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన గిద్దలూరు ట్రస్ట్ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రొద్దుటూరులోని వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. జయచంద్రారెడ్డి ప్రకాష్ రెడ్డిని అభినందించారు. సమాజంలోని నిరుపేదలు, నిరాశ్రయులు, ఆపదలో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది కూడా ఆయనను అభినందించారు.

దాతల సహకారంతో అయ్యప్ప ఆలయంలో భక్తులకు నూతన వసతి సదుపాయం



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (సీమవార్త): అయ్యప్ప మాలధారణ చేసే స్వాములకు వసతి కల్పించడంతో పాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను విస్తరించే లక్ష్యంతో స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్మించిన శివపార్వతుల సదన్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం, అమృతేశ్వరాలయం చైర్మన్ కొవ్వూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. 1991లో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలనే సంకల్పం కలిగిందని, స్వామి కలలో ఇచ్చిన సూచనతో స్నేహితులతో కలిసి ఆలయ నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం తనకు వెనుక వైపు ఉన్న ఎకరా స్థలాన్ని అందించడంతో పాటు అవసరమైన అదనపు స్థలాన్ని సమకూర్చుకుని, నామా రమేష్, పలువురు గురుస్వాములు, స్నేహితులు, కమిటీ సభ్యుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు వివరించారు. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అయ్యప్ప మాలధారణ చేసే స్వాములకు ఇంటి వద్ద వసతి సమస్యలు ఎదురైనప్పుడు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు శివపార్వతుల సదన్ నిర్మాణానికి సంకల్పించినట్లు తెలిపారు. తనతో పాటు పలువురు దాతలు ఆర్థిక సహకారం అందించడంతో భవన నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమాల నిర్వహణతో పాటు శివపార్వతుల సదన్ సేవలు కొనసాగేందుకు భక్తులు, దాతలు తమ వంతు విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వామి, అమృతేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, శిష్య బృందం పాల్గొని శివపార్వతుల సదన్ నిర్వహణకు, అన్నప్రసాద సేవకు విరాళాలు అందజేశారు.

సజావుగా రెండవ రోజు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం.

ఎంపీడీవో ఏలూరు వెంకటేష్.



ధర్మవరం నవంబర్ 16 సీమ వార్త; ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలలో సర్పంచుల పోటీలకు గాను సోమవారం సర్పంచ్ అభ్యర్థులుగా 42మంది, వార్డు సభ్యులుగా 82 మంది నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ఎంపీడీవో ఏలూరు వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో కూడా పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్లను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జర్నలిజానికి దిక్సూచి రామోజీరావు



ప్రొద్దుటూరు, నవంబరు 16, (సీమవార్త): తెలుగు జర్నలిజంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన మీడియా దిగ్గజం చెరుకూరి రామోజీరావు జయంతి వేడుకలను సోమవారం స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఈనాడు పత్రిక ద్వారా తెలుగు జర్నలిజానికి నూతన దిశానిర్దేశం చేసిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు భాషలో నూతన పదాల పరిచయం, మహా నిఘంటువు రూపకల్పన ఆయన ఆశయాలని, వాటిని నెరవేర్చడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు ధనరాజ్, రాజేంద్ర, రమణ, గౌరి, విశ్రాంత ఉపాధ్యాయులు సుధారాణి, సుధాకర్, డి.ఎల్. శ్రీనివాసుల రెడ్డి, కొండ, ఒంటేరు విజయ భాస్కర్ రెడ్డి, రవితేజ, పున్నం రవికుమార్, సూరి, రవిరెడ్డి తదితరులు పాల్గొని రామోజీరావుకు నివాళులర్పించారు.

నామినేషన్లకు అడ్డుపడితే కఠిన చర్యలు: సీఐ సురేష్ రెడ్డి



టి సుండుపల్లి నవంబర్ 16సీమ వార్త మడితాడు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వెళుతున్న గోళ్ల రెడ్డప్ప నాయుడు, ఆయన తల్లి రమాదేవిపై దాడికి యత్నించిన కేసులో శివప్రసాద్ నాయుడు అలియాస్ (గుట్టబాబు)తో పాటు మరో తొమ్మిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసుకోవాలని, అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్ - మండల స్థాయి పోటీలు విజయవంతం.

ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్.



ధర్మవరం నవంబర్ 16 సీమ వార్త ; ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి మాక్ పార్లమెంట్ పోటీలు ఘనంగా నిర్వహించామని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు పార్లమెంట్ విధానం, చర్చలు, ప్రశ్నోత్తరాలు, బిల్లులపై చర్చ వంటి అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, వాక్పటిమ పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లతోపాటు ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దోమతెరల పంపిణీ



టి. సుండుపల్లి, నవంబర్ 16సీమ వార్త మండల పరిధిలోని కె.జి.బి.వి, ట్రైబల్, ఎస్సీ, బీసీ వసతి గృహాలతో పాటు జి.కె. రాచపల్లి హాస్టల్ విద్యార్థులకు వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్ దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని, విద్యార్థులు రాత్రిపూట దోమతెరలు ఉపయోగించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఎస్.ఎస్. దాస్, ప్రిన్సిపాల్ గీత, వెంకటేశ్వర్లు నాయుడు, సూపర్‌వైజర్ సదాశివారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రామయ్య, సీహెచ్ఓ ఫిరుదోస్ ఆశ పాల్గొన్నారు.

ఆసుపత్రి మార్చురీలో గుర్తుతెలియని మృతదేహం..

ఆచూకీ తెలిసినవారు సంప్రదించండి



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (సీమవార్త): అనారోగ్యంతో బాధపడుతూ ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు, పోలీసులు తెలిపారు. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 1.40 గంటలకు ఆసుపత్రిలో చేరిన సదరు వ్యక్తి, నవంబర్ 16వ తేదీ తెల్లవారుజామున ఒంటి గంటకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. అతని ఆచూకీ తెలిసినవారు, కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరైనా ఉంటే ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవాలని ఓపీ హెడ్ కానిస్టేబుల్ షబ్బీర్ కోరారు. సమాచారం కోసం 9154666607 ను సంప్రదించాలన్నారు.

పుస్తక పఠనంతోనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం



రాజుపాలెం, నవంబర్ 16, (సీమవార్త): పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవచ్చని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎం. బషీద్ పేర్కొన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాజుపాలెం శాఖా గ్రంథాలయంలో సోమవారం మూడో రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి డాక్టర్ బషీద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల స్థాపన, అభివృద్ధి కోసం అయ్యంకి వెంకటరమణయ్య చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. గ్రంథాలయ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం, ఆలోచనా పరిజ్ఞానం పెరగడంతో పాటు మనిషి వ్యక్తిత్వ వికాసానికి మార్గం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్. ప్రతాపుడు, లైన్‌మెన్ ఎన్.వి. నారాయణరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

కురవల్లి సర్పంచ్ అభ్యర్థిగా జి. మంజునాథరెడ్డి నామినేషన్ దాఖలు



బొమ్మనహల్, నవంబర్ 16 (సీమ వార్త): బొమ్మనహల్ మండలంలోని కురవల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా చంద్రగిరి గ్రామానికి చెందిన జి. మంజునాథరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయన నామినేషన్ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జి. మంజునాథరెడ్డికి మద్దతుగా జి. చంద్రశేఖర్‌రెడ్డి, కే. చంద్రశేఖర్‌రెడ్డి, జి. ధనుంజయరెడ్డి, జి. పుల్లారెడ్డితో పాటు పలువురు అభిమానులు, కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జి. మంజునాథరెడ్డి మాట్లాడుతూ.. కురవల్లి గ్రామ ప్రజలు తనకు అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు, మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు.

డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కలిసిన తాడిపత్రి జర్నలిస్టులు

జర్నలిస్టుల రైల్వే పాస్ రెన్యూవల్ పై డీఆర్ఎంతో చర్చ



తాడిపత్రి నవంబర్ 16 సీమ వార్త: జర్నలిస్టుల రైల్వే పాస్ రెన్యూవల్ విషయంపై గుంతకల్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) చంద్రశేఖర్ గుప్తాతో తాడిపత్రి జర్నలిస్టులు చర్చించారు.కోవిడ్ సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను ఇప్పటికీ పునరుద్ధరణ చేయలేదని, దీంతో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. కోవిడ్ కారణంగా పాసులు రద్దయినప్పటి నుంచి గత 5 ఏళ్లుగా జర్నలిస్టులు సొంత ఖర్చులతో ప్రయాణాలు చేయాల్సి వస్తోందని, దీంతో ఆర్థిక భారం పెరిగిందని వాపోయారు. పాసుల పునరుద్ధరణ, రెన్యూవల్ ప్రక్రియను సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాసుల పునరుద్ధరణ అంశం రైల్వే బోర్డు పరిధిలో ఉందని, కాబట్టి గుంతకల్ డివిజన్ నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని జర్నలిస్టులు కోరారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, కాబట్టి రైల్వే పాస్ లు వారికి ఎంతో అవసరమని వివరించారు. దీనిపై డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా సానుకూలంగా స్పందించారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎగ్జిబిషన్ సామగ్రికి కాపలా.. బకాయిలు వసూలయ్యే వరకు నిఘా

ప్రొద్దుటూరు, నవంబర్ 16, (సీమవార్త): మున్సిపాలిటీకి ఎగ్జిబిషన్ కాంట్రాక్టర్ చెల్లించాల్సిన పాత బకాయిల వసూలుతో పాటు ఎగ్జిబిషన్ సామగ్రి పరిరక్షణకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సోమవారం 22 అంశాలతో కూడిన కార్యాలయ ఉత్తర్వులు జారీ చేస్తూ రెవెన్యూ, ఇంజనీరింగ్ సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. చైర్మన్ (డిజిగ్నేటెడ్) ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ నుంచి రావాల్సిన బకాయిలు తప్పనిసరిగా వసూలు చేయాలని, ఇందుకోసం రెవెన్యూ విభాగం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ ఇస్తానన్న బ్యాంకు గ్యారెంటీని తక్షణమే స్వీకరించాలని సూచించారు. ఎగ్జిబిషన్ ప్రాంగణంలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిస్థితిని ఫొటోలతో సహా నివేదించాలని స్పష్టం చేశారు. సామగ్రి తరలింపును అడ్డుకునేందుకు పోలీసులతో కలిసి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. కెమెరాల అనుసంధానాన్ని పోలీసు అధికారులు, కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్‌కు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. విడిగా ఉన్న ఎగ్జిబిషన్ సామగ్రిని ఇనుప గొలుసులతో తాళాలు వేసి రెవెన్యూ విభాగం ఆధీనంలో భద్రపరచాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనల ప్రకారం నవంబర్ 24వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటూనే, సామగ్రి అప్పగింత, స్వాధీన ప్రక్రియను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం సామగ్రి విలువను అసలు తయారీదారు ఆధారంగా అంచనా వేసి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని, పాత బకాయిల వివరాలతో ప్రాంతీయ సంచాలకులు, పురపాలక పరిపాలన సంచాలకులకు నివేదిక పంపాలని పేర్కొన్నారు. విధుల పర్యవేక్షణకు సీనియర్, రెగ్యులర్ సిబ్బందికి షిఫ్టుల వారీగా బాధ్యతలు అప్పగించాలని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు అదనంగా మరో రెగ్యులర్ ఉద్యోగిని నియమించాలని సూచించారు. మున్సిపల్ హైస్కూల్ మైదానంలో మూడు చక్రాలకు మించిన వాహనాల రాకపోకలను నియంత్రించాలని, ప్రహరీ గోడకు ఎక్కడైనా ఖాళీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల విధుల్లో ఉన్న మున్సిపల్ సిబ్బందితో కాంట్రాక్టర్ అనుచరులు దూకుడుగా వ్యవహరించిన నేపథ్యంలో, విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. రాత్రి విధులకు అవసరమైన టార్చిలైట్లు, ఇతర పరికరాలు అందించాలని, ఎగ్జిబిషన్ నిర్వాహకులు లేదా ఇతర వ్యక్తులు ఇచ్చే ఆహార పదార్థాలు, పానీయాలను సిబ్బంది స్వీకరించకూడదని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, లెక్కించిన సామగ్రి కనిపించకుండా పోయినా బాధ్యులైన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన



చోటుచేసుకుంటే వెంటనే చైర్మన్, కమిషనర్, సీఐ, అసిస్టెంట్ కమిషనర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు అసిస్టెంట్ కమిషనర్ గౌడ్, డీఈ రాజేష్, చిన్నప్పలకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పత్రికా దినోత్సవ వేడుకలు



తాడిపత్రి నవంబర్ 16 సీమ వార్త: జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాడిపత్రిలో విలేకరులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన నవంబర్ 16వ తేదీని ప్రతి ఏటా జాతీయ పత్రికా దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా జర్నలిస్టులందరూ కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా నిలుస్తుందని, ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్, రైల్వే పాస్ పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు. జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ తాడిపత్రి నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..
పంచాయితీ అభివృద్ధి కి కృషి చేస్తా:

నల్లమాడ కూటమి సర్పంచ్ అభ్యర్థి డి. సూర్యనారాయణ రెడ్డి



నల్లమాడ:నవంబర్16 (సీమ వార్త): మండలంలోని నల్లమాడ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం తన సాయి శక్తుల కృషి చేస్తానని ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ..నల్లమాడ కూటమి సర్పంచ్ అభ్యర్థి దుద్దుకుంట సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రం లో టిడిపి నాయకులతో కలిసి సోమవారం ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కూటమి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.దీంతో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల సహకారముతో గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన పనులు కోసం నిధులు తెచ్చి పనిచేస్తానని, అభివృద్ధి పనులు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.అయితే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అంతేకాక మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. అంతేకాకుండా మండల అభివృద్ధి తో పాటు గ్రామ ప్రజల కు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే మీ ముందుకు వచ్చానని,రాజకీయాలకు కుల,మతాలకు,అతీతంగా ప్రజాసేవ చేస్తానని,నాకు సంపాదించుకోవాలనే ఆశతో కాదని,డబ్బుపై వ్యామోహం లేదని కేవలం మండల అభివృద్ధి చేయాలని సంకల్పముతో సర్పంచ్ గా పోటీలో నిలుస్తున్నట్లు అన్నారు. ఇంతవరకు ఎవరు అభివృద్ధి చేయలేని విధంగా,నా హయాంలోఅభివృద్ధి అంటే ఏమనేది మాటల్లో కాకుండా చేతుల్లో చేసి చూపిస్తానన్నారు.కావున ఒక్కసారి సర్పంచ్ గా అధికారం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమం లో మహమ్మద్ రఫీ, టీచర్ లక్ష్మన్న, అబ్బాస్ ఖాన్, రంజిత్ కుమార్,మస్తాన్ వలి,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, అంజన్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నె కొత్తపల్లి మండలంలో రెండో రోజు సర్పంచులు 54 వార్డు మెంబర్లు 85 దాఖలాలయ్యాయి.

ఎంపీడీవో బాలకృష్ణ తెలిపాడు.



చిన్న కొత్తపల్లి నవంబర్ 16 (సేమ్ వార్త). చెన్నె కొత్తపల్లి మండలంలో రెండో దశలో నామినేషన్ ప్రక్రియ లో54. నామినేషన్లు వార్డ్ మెంబర్లు 85 దాఖలు చేశారు ఎంపీడీవో బాలకృష్ణుడు తెలిపారు.

ఢీకొన్న రైళ్లు... చెల్లాచెదురైన బోగీలు..!!



-మొదటిపేజీ తరువాయి

చూపించారు రైల్వే అధికారులు.

తాడిపత్రి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలొ సోమవారం ఈ విన్నూత్న మాక్ డ్రిల్ కు వేదికైంది. డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, రైల్వే సిబ్బంది కలిపి సుమారు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రైలు ప్రమాదం జరిగినప్పుడు క్షణం ఆలస్యం చేసినా విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే సిబ్బంది ఎలా అప్రమత్తం కావాలి? అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రయాణికులను ఏ విధంగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి? బోగీలు పట్టాలు తప్పినప్పుడు వాటిలో చిక్కుకున్న బాధితులను ఎలా బయటకు తీసుకురావాలి? అనే అంశాలను అధికారులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

బోగీల్లో చిక్కుకున్న క్షతగాత్రులను జాగ్రత్తగా బయటకు తీసుకురావడం, గాయాల తీవ్రతను బట్టి ప్రథమ చికిత్స అందించడం, అంబులెన్స్ ల ద్వారా ఆసుపత్రులకు తరలించడం వంటి ప్రతి అంశాన్ని ఒక్కొక్కటిగా వివరించారు. ప్రమాద సమయంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ బాధితుల ప్రాణాలను ఎలా కాపాడాలో సిబ్బందికి అవగాహన కల్పించారు.

ప్రతి సెకను విలువైనది: డీఆర్ఎం

ఈ సందర్భంగా డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ, "ప్రమాదం జరిగినప్పుడు ప్రతి సెకను విలువైనది. అన్ని శాఖలు కలిసి పనిచేస్తేనే ప్రాణనష్టాన్ని తగ్గించగలం. అందుకే ఈ మాక్ డ్రిల్ నిర్వహించాం" అని పేర్కొన్నారు.

నిజం ప్రమాదమే అనుకున్న ప్రజలు

మాక్ డ్రిల్ ను చూసేందుకు స్టేషన్ కు వచ్చిన ప్రజలు ఆసక్తిగా తిలకించారు. నిజంగా ప్రమాదం జరిగిందేమో అని మొదట భయపడ్డామని, తర్వాత మాక్ డ్రిల్ అని తెలిసి ఊపిరి పీల్చుకున్నామని చెప్పారు. రైల్వే సిబ్బంది స్పందన చూసి ప్రజలు అభినందనలు తెలిపారు.

తాడిపత్రిలోనే ఎందుకు?

తాడిపత్రి రైల్వే జంక్షన్ గుండా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అందుకే ఇక్కడ సిబ్బందిని ఎప్పుడూ సిద్ధంగా ఉంచేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో

డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం బి.ఎస్. శివప్రసాద్, డీఎంఈ మణికుమార్, డీఈఈ సుదర్శన్ రెడ్డి, డీసీఎం సత్యనారాయణ, సీనియర్ డీఈఈ భాషా, సీఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డీఈ రవి, డీఓఎం పూర్ణచంద్రరావు, ఏడీఎస్ఓ లక్ష్మణ్ తదితర అధికారులు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి దూరం


కాగజ్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి కోసం ఆర్థిక సంఘం నిధులు, వీబీజీరామ్‌జీ, జనరల్ ఫండ్ తదితర నిధులను ఏటా విడుదల చేస్తున్నప్పటికీ సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంటుంది. కాగజ్‌నగర్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ కూడా వీటి అభివృద్ధి జరుగడం లేదు. కాగజ్‌నగర్‌కు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న దరిగాం సమస్యల వలయంలో ఉం ది. ఈ గ్రామానికి వెళ్లేందుకు కనీస రోడ్డు సౌకర్యం లేదు. మధ్యలోని ఒర్రెలపై వంతెనలు లేవు. ఈ గ్రామానికి చెందిన వారు నిత్యం కాగజ్‌నగర్‌కు రావాలంటే కాలినడకే శరణ్యమవుతోంది.

ఏళ్లుగా సమస్య ఉన్నా..

ఏళ్లుగా ఈ సమస్య ఉన్నప్పటికీ ప్రభుత్వాలు మారుతున్నా ఈ గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించ డం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అత్యవసర పరిస్థితి వస్తే దేవుడిపై భారం వేసి కాలం గడుపాల్సిన పరిస్థితి ఉంది. కాగజ్‌నగర్ చెక్ పోస్టు సమీపం నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న నారాపూర్ పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉంది. గ్రామానికి వెళ్లేందుకు వంతెన కూలి పోయి ఇప్పటికీ ఆరు సంవత్సరాలు గడిచింది. చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు గ్రామ సమీ పంలో ఉన్న వాగు పూర్తిగా ఉప్పొంగి పోతోంది. తమకు వంతెన నిర్మించాలని అధికారులకు గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. అలాగే నాయకులు, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. అయినా కూడా ఇంత వరకు పరిస్థితి ఏ మాత్రం మారలేదని పలువురు చెబుతున్నారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక పోవడంతో నిత్యం అవస్థలు పడాల్సి వస్తోందని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు.

వాంకిడికి వెళ్లే ప్రధాన రహదారిపై..

మండలంలోని అంకుసాపూర్ గ్రామం నుంచి వాంకిడికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో కూడా వంతెన నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే వాంకిడికి ఆసిఫాబాద్ మీదుగా కాకుండా అంకుసాపూర్ మీదుగా మార్గంతో కిలో మీటర్ల మేర తగ్గి దగ్గరగా ఉం టుంది. 2009లో ఈ వంతెనకు నిర్మాణం ప్రారంభిం చారు.



ప్రభుత్వాలు మారడం, నిధులు విడుదల చేయక పోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే చేతులె త్తాశారు. దీంతో ఆయా గ్రామాల్లోని వందలాది కుటుంబాలు కాలినడకనే కాగజ్‌నగర్‌కు రావాల్సిన పరిస్థితి. గిరి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గత ప్రభుత్వం ఈ పనులకు రివైజ్ టెండర్లను పిలిచి పనులు ప్రారంభించినప్పటికీ కూడా ఇంకా పిల్లర్ల దశ వీడని పరిస్థితి ఉంది. వర్షాకాలం వచ్చిందంటే ఈ గ్రామాలకు పూర్తిగా రాకపోకలు సాగని పరిస్థితి ఏర్పడింది. కేవలం చలి కాలం, ఎండ కాలం మాత్రమే తాత్కాలి మట్టి రోడ్డు గుండా వెళ్లాల్సి ఉంటుంది.

చిన్నపాటి వర్షం కురిస్తేనే..

చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు పూర్తిగా రోడ్డు కొట్టుకొని పోతోంది. దీంతో వాగు దాటాలంటే కూడా పోలేని పరిస్థితి ఉంది. తమకు శాశ్వత పరిష్కారం చూపాలని పలుమార్లు మొర పెట్టుకు న్నా పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గిరి గ్రామాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నప్పటికీ నిధులు విడుదల జాప్యం, అధికారులు పట్టింపులేని తనంతోనే సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. మండల పరిధిలోని కోసినిలో కూడా లోలెవల్ వంతెన ఉండడం చిన్న పాటి వర్షం కురిస్తేనే గుట్టలపై నుంచి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగి రాకపోకలు నిలిచి పోతాయి. ఇప్పటికీ పలు ప్రమాదాలు జరుగుతున్న కూడా ఈ విషయంలో చర్యలు చేపట్టడం లేదు. రాత్రి వేళల్లో వాగు ఉప్పొంగి ప్రవహిస్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. కాగజ్‌నగర్ పట్ట ణ సమీప గ్రామాల పరిస్థితి ఇలా ఉంటే అటవీ ప్రాంత గిరి ప్రాంతాల పరిస్థితి ఏవిధంగా ఉందో ఊహించవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలపై సభ్యుల ఆగ్రహం

దహెగాం : గ్రామాల్లోని విద్యుత్ సమస్యలు, ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలు సరి చేయడం లేదని పలువురు సర్పంచ్‌లు విద్యుత్ అధికారులపై మండి పడ్డారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో సోమవారం ఎంపీడీవో నసిరుల్లాఖాన్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు ఎస్‌భారతి, ఇందిర శంకర్, ప్రవంతి, ఇంద్రక్క మాట్లాడుతూ గ్రామాల్లోని ఇండ్ల మీద ఉన్న విద్యుత్ తీగలను సరి చేయడం లేదని విద్యుత్ శాఖ ఏఈ రవీందర్‌ను ప్రశ్నించారు. గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను గుర్తించి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏఈ. రవీందర్ తెలిపారు. వ్యవసాయ శాఖ సంబంధించిన వివరాలను ఏఈవో లావణ్య చదివి వినిపించారు. లగ్గాం సర్పంచ్ కొండ్ర మహేష్ గౌడ్ గ్రామాల్లో ఇప్పటికే పలు విత్తన వరి కంపెనీలు విత్తనాలు సరఫరా చేశాయని చెప్పారు. రైతులు నారుమల్లు సిద్ధం చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎన్ని గంటలు సరఫరా చేస్తారని ప్రశ్నించారు. ఏఈ రవీందర్ విద్యుత్ సరఫరా వివరాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఏఈవో లావణ్య విత్తన కంపెనీలకు సూచించినప్పటికీ సరఫరా చేస్తున్నారని సమాధానం ఇచ్చారు. రాంపూర్ సర్పంచ్ రాజలింగు



మాట్లాడుతూ వంట చెరుకు కోసం వెళ్లిన వారిని అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని చెప్పారు. అదే విధంగా గ్రామంలో ఇళ్లు కట్టుకున్న రహదారులు వేసినా అడ్డుకోవడం సరికాదని తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కె తిరుపతిగౌడ్, ఎంపీవో శ్రీనివాస్, ఎంఈవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ఆసిఫాబాద్ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, డీఆర్వో వేణులతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగంబస్తీకి చెందిన పోచమ్మ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం నూర్‌నగర్‌కు చెందిన జగన్నాథ్ తన పిల్లలు తన ఆస్తిని మొత్తం తీసుకొని తన పోషణ పట్టించుకోవడంలేదని తన ఆస్తిని తనకు అప్పగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం బెండార గ్రామానికి చెందిన హరిక తనకు ఆశ వర్కర్‌గా ఉపాధి కల్పించాలని దరఖాస్తు అందజేశారు. సిర్పూర్(యూ) మండలం పాములవాడ గ్రామానికి చెందిన ఆత్రం అర్జుబాయి తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ పట్టణం బాలాజీనగర్‌కు చెందిన స్వప్న తనకు రెండు పడకల గదుల ఇళ్లు కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నారు. కెరమెరి మండలం చౌపన్‌గూడ గ్రామానికి చెందిన గిరిజనులు తమ వ్యవసాయభూములకు బావులు, బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అర్జీ సమర్పించారు. కలెక్టరేట్‌లో సాధారణ ప్రజావాణి కార్యక్రమంతో పాటు పిల్లల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పిల్లలు తమతమ సమస్యలను ప్రజావాణిలో అదికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి



హాజరయ్యారు. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, అదనపు గదుల నిర్మాణం, మూత్రశాలలు నిర్మించాలని అర్జీ సమర్పించారు. మండలంలోని వావుదాం గ్రామానికి చెందిన విద్యార్థులు తమ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు నూతన భవనం, తాగునీరు, వంటశాల, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అర్జీ సమర్పించారు. చింతలమానేపల్లి మండలం దబ్బా గ్రామానికి చెందిన అచ్యుతవల్లి అనే 6వ తరగతి విద్యార్థిని తనకు కరీంనగర్ జిల్లా చింతకుంటలో గల సాంఘిక సంక్షేమ పాఠశాలలో సీటు వచ్చిందని తనకు దూరం అవుతున్నందున జిల్లాలో ఏదైన గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని దరఖాస్తు అందజేసుకున్నది. పిల్లల ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా నిరంతర ప్రక్రియ..!!

-మొదటిపేజీ తరువాయి

వీటిలో ఎవరూ ఆలస్యం చేసినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని అధికారులను హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్నినో పరిస్థితులు ఉన్నందున,రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ అధికారులు వెంటనే జిల్లాలోని అన్ని చెరువులు,కాలువలు,కుంటలలో (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) కింద అవసరమైన రిపేర్లన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి. వర్షపు నీరు వృథా కాకుండా ప్రతి బొట్టు చెరువులు, కుంటల్లోకి చేరి భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి.డ్వామా అధికారులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పిస్తూ,జలధార – జలహారతి 2.0 కింద కేటాయించిన జల సంరక్షణ పనులన్నింటినీ శరవేగంగా పూర్తి చేయాలి. పూడికతీత,చెక్ డ్యామ్‌ల నిర్మాణం,ఇంకుడు గుంతలు,చెరువుల పునరుద్ధరణ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి.సమీక్షలో పాల్గొన్న ప్రతి అధికారినీ "వాటర్ ప్రొవైడింగ్ అధికారి"గా కలెక్టర్ అభివర్ణించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి మరియు సాగునీటి ఎద్దడి రాకూడదని, నీటి అవసరం ఎక్కడ ఉన్నా గుర్తించి అక్కడ భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ,డిడబ్ల్యుఎంఏ పిడి విజయ ప్రసాద్,ఇరిగేషన్ ఇఇ,డ్వామా శాఖల ఉన్నతాధికారులు, ఏపీ డి లు, ఏపీవో లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

లీడర్ ను చేసేది ఓటరే..!!

-మొదటిపేజీ తరువాయి

మారుతాయని ప్రతిపక్ష పార్టీలు భావిస్తున్నాయి

కూటమి ప్రభుత్వం ఆశలు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సంక్షేమ పథకాలు మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని కూటమి నాయకులు చెబుతున్నారు గ్రామంలో తాగునీరు పారిశుద్ధ్యం విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు ప్రభుత్వ పనితీరుకు పంచాయతీ ఎన్నికలు ప్రజాభిప్రాయానికి వేదికగా నిలుస్తాయని కూటమి శ్రేణులు భావిస్తున్నారు

ప్రతిపక్షాల వ్యూహాలు...

మరోవైపు వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేస్తూ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానంగా ప్రస్తావించాలని భావిస్తున్నారు గ్రామస్థాయి సమస్యలు ప్రజా హక్కులు స్థానిక అభివృద్ధి అంశాలతో ప్రజలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు

స్థానిక సమస్యలే అజెండా. ..

చిలమత్తూరు మండలంలో పలు గ్రామాల్లో తాగునీరు, రహదారులు డ్రైనేజ్ పారిశుద్ధ్యం వీధిలైట్లు రైతుల సమస్యలు ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది గ్రామంలో అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు సామాజిక సంబంధాలు గతంలో చేసిన సేవలు కూడా ఓటర్ల నిర్ణయంపై ప్రభావం చూపనున్నాయి పార్టీ గుర్తింపు కంటే ప్రజలకు సేవ చేసే వ్యక్తికే ప్రాధాన్యత ఇస్తామని గ్రామీణ ప్రాంతా ప్రజలు చర్చించుకుంటున్నారు

ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ..

మొత్తంగా చిలమత్తూరు మండలంలో పంచాయతీ ఎన్నికలు అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి కూటమి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం ఎంత మేరకు ఉందో ప్రతిపక్షాలు ప్రజలను ఏ మేరకు ఆకట్టుకుంటాయో ఎన్నికల ఫలితాలు తేల్చనున్నాయి అయితే ప్రస్తుతం గ్రామాల్లో వినిపిస్తున్న రాజకీయ చర్చలే తుది ఓటర్ నిర్ణయానికి సంకేతం కాదని ప్రజల అసలు అభిప్రాయం పోలింగ్ సమయంలోనే స్పష్టం అవుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలి

తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జేఏసీ

హైదరాబాద్ : సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జేఏసీ డిమాండ్ చేసింది. 2004 నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉద్యోగులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఓపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరింది,

సోమవారం నాడు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐకాస ఛైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన రెండు డీఏలతో పాటు మిగిలిన డీఏలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. పీఆర్సీ కమిటీ నివేదిక తెప్పించుకుని వెంటనే పీఆర్సీ అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలి. బిల్లుల చెల్లింపుల కోసం గ్రీన్ ఛానల్స్ ఏర్పాటు చేయాలి. ఉద్యోగులు, పెన్షన ర్లకు రావాల్సిన ఆర్థిక రాయితీలు వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగుల పదోన్నతులు, రెగ్యులరైజేషన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేసారు. జూనియర్ లెక్చరర్లు, పంచాయతీ కార్యదర్శుల పోస్టుల సమస్యలు పరిష్కరించాలి. 317 జీవో ద్వారా ఏర్పడిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. జీవో 191 అమలులో ఉన్న సమస్యలను తొలగించాలి. జీవో 25ను రద్దు చేసి ఉపాధ్యాయులకు కొత్త విధానం తీసుకురావాలి. ఇంటర్మీడియట్ బోర్డు విలీనం నేపథ్యంలో స్కూల్ ఎడ్యుకేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఈహెచ్ఎస్ పథకంలోని లోటుపాట్లు సరిచేసి పకడ్బందీగా అమలు చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు

మోండా మార్కెట్ లో సీసీ కెమెరాల ఏర్పాటు

సికింద్రాబాద్ : ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

మోండా మార్కెట్ లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం మార్కెట్ కు వచ్చే వేలాదిమంది వినియోగదారులు, మార్కెట్ లోని వ్యాపారులకు సీసీ కెమెరాల ఏర్పాటు తో ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఏమైనా ఘటనలు జరిగితే నిందితులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం మార్కెట్ లో తిరుగుతూ వ్యాపారుల ను పలకరించారు. వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

లంగర్ హౌజ్‌లో ఏఎస్ఓ బుస్రా సుల్తానా చేపట్టిన మరో కీలక చర్య!

లంగర్ హౌజ్‌లో జరుగుతున్న గ్యాస్ దొంగతనాల దందాను పౌర సరఫరాల శాఖ అధికారులు మరో భారీ దాడుల్లో బట్టబయలు చేశారు. అధికారుల కథనం ప్రకారం, ఒక గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్ల సీళ్లను తీసి, ఒక్కో సిలిండర్ నుండి సుమారు 2 కేజీల ఎల్పీజీని తీసుకొని, వినియోగదారులకు సరఫరా చేసే ముందే వాటిని తిరిగి సీల్ చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో, పౌర సరఫరాల శాఖ అధికారులు సుమారు 30 నుంచి 35 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.కొంతమంది గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అక్రమ గ్యాస్ కార్యకలాపాలలో పాల్గొన్న వారితో కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.ఏజెన్సీ సిబ్బంది ప్రమేయంపై పౌర సరఫరాల శాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలి. ఇలాంటి దురాచారాలను నివారించి, వినియోగదారులను రక్షించడానికి ఆకస్మిక తనిఖీలను కొనసాగించాలి.

కేఎల్ హెచ్ యూనివర్సిటీ విద్యార్థికి 2025

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL 2013/54348 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881